# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 27, జనవరి 2026 | 16 పేజీలు




## సంక్షేమ పథకాల అమలులో..
# ముందంజ

- ప్రభుత్వ పథకాలు ప్రతిరోజు సమీక్ష
- అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తింపు
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేత
- రోజువారి నివేదికలు అందజేయడంతోనే పథకాల అమలులో ముందంజ
- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్
- పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండా పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్
- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త

2లో..





2లో..

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

కరీంనగర్, ప్రభాతవార్త : భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్

# నిఘా నీడలో.. ప్రయోగ.. పరీక్షలు

- ఒక్కొక్క కళాశాలకు రూ. 50 వేలు మంజూరు
- ఫిబ్రవరి 2 నుండి పరీక్షలు ప్రారంభం
- పరీక్షల నిర్వహణకు 41 కేంద్రాలు ఏర్పాటు





2లో..

## పరికరాల కొనుగోలుకు పైసలు విడుదల

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు ప్రారంభించే ఏర్పాట్లలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే ఇంగ్లీష్ ప్రయోగ పరీక్షలు పూర్తయ్యాయి. ఎథిక్స్, ఎన్విరాన్మెంట్ పరీక్షలు జరుగుతున్నాయి. ఫిబ్రవరి 2 నుంచి ఎంపీసీ, బైపిసి విద్యార్థులకు రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, జంతు శాస్త్రం, భౌతిక శాస్త్రం ప్రయోగ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. నాలుగు విడతల్లో ఈ ప్రయోగ పరీక్షలు జరుగుతాయి. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే సిలబస్ పూర్తి చేసి రివిజన్ చేస్తున్నారు. సైన్స్ విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో ప్రయోగ పరీక్షలు కళాశాలలో ప్రాక్టీస్ చేయించారు. ప్రయోగ పరీక్షలకు సంబంధించి అవగాహన కల్పించారు. గత కొద్ది రోజులుగా పరికరాలు లేకపోయినప్పటికీ ఉన్న వాటితోనే

# సంక్షేమ పథకాల అమలులో ముందంజ

ప్రభుత్వ పథకాలు ప్రతిరోజు సమీక్ష

అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తింపు

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేత

రోజువారి నివేదికలు అందజేయడంతోనే పథకాల అమలులో ముందంజ

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

జాతీయ జెండా పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో అర్హులను గుర్తించి అందజేయడంలో ముందంజలో ఉన్నామని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుజగిత్యాల పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ గీతాలాపనతో, సైనిక బ్యాండ్‌ల మధ్య జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు, ఎన్ సి సి పరేడ్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ పౌరులకు సమాన హక్కులు, బాధ్యతలు కల్పిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి, పౌరసేవలు, సంక్షేమం ఎంతో ముందంజలో పనిచేస్తుందని పేర్కొన్నారు వ్యవసాయ రంగంలో రైతులకు మద్దతు ధరలు, పంట బీమా, సన్న రకం వడ్లకు బోనస్, రైతు సేవా కేంద్రాలు ప్రభావవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఖరీఫ్–రబీ సీజన్లలో పంటల విస్తీర్ణం పెరిగినట్టు వివరించారు. మార్కెట్ యార్డుల్లో ఎంఎస్పి చెల్లింపులు పారదర్శకంగా జరిగాయని పేర్కొన్నారు. ఆరోగ్యరంగంలో జిల్లాలో పి హెచ్సి మాతృశిశు ఆరోగ్యం, అంగన్వాడీ సేవలు సమర్థవంతంగా సాగుతున్నాయని తెలిపారు. విద్యా రంగంలో పాఠశాలల మౌలిక సదుపాయాల పెంపు, డిజిటల్ బోధన, లైబ్రరీలు మరియు లాబ్‌ల ఏర్పాటుతో విద్యార్థుల అకాడమిక్ వాతావరణం మెరుగుపడినట్టు వివరించారు. బాలికల విద్య ప్రోత్సహానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణాభివృద్ధిలో పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, సిసిరోడ్లు, డ్రైనేజీలు, లైటింగ్, త్రాగునీటి సరఫరా వంటి పౌరసేవలు అమలు అవుతున్నాయని తెలియ జేశారు. పట్టణాభివృద్ధిలో రోడ్లు, స్వచ్ఛ భారత్ కార్యక్రమం, ట్యాంకుల పునరుద్ధరణ, పారిశుద్ధ్య చర్యలు అమలు అవుతున్నాయని వివరించారు. విధుల్లో ప్రతిభ కనబరిచిన వివిధ ఆయా శాఖల ఉద్యోగులకు ప్రశంస పత్రాలు , బహుమతులు అందజేశారు. "ప్రతి ఉద్యోగి విధి నిర్వహణ అంటే పవిత్ర బాధ్యత. ప్రజా సేవ అంటే నమ్మకం నిలబెట్టడం" అంటూ పేర్కొన్నారు. ఉద్యోగులు మరింత బాధ్యతగా విధులు నిర్వర్తించి అభివృద్ధిలో జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలన్నారు. పోలీస్, రెవెన్యూ, విద్య, ఆరోగ్య, మెప్మా గ్రామపంచాయితీలు, డిఆర్డిఏ, ఐసిడిఎస్ , ఇతర శాఖలు అవార్డులు అందుకున్నాయి అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ బలాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా అధికారులు వారి వారి విభాగాలలో ప్రతిరోజు మండలాలు గ్రామాలు పర్యటిస్తూ పలుప పథకాలపై ప్రజలకు వివరిస్తూ అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా విద్యా వైద్యం వ్యవసాయం విద్యుత్ మహిళా సంక్షేమం మహాలక్ష్మి పథకం ఇందిరా మహిళా శక్తి సంక్షేమ వసతి గృహ ఇందిరమ్మ ఇల్లు సన్నబడ్లకు బోనస్ రేషన్ కార్డులు భూభారతి ఉద్యానవన శాఖ పంచాయతీ రాజ్ తదితర శాఖలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని రంగాల ముందంజలో ఉన్నామని ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి శాఖలో అభివృద్ధితోపాటు ప్రతిరోజు పనుల పరిశీలన రోజువారి పనులు నివేదిక తో పాటు నెల నెల సమీక్ష చేస్తూ అన్ని పథకాలలో ముందంజలో ఉన్నామని పేర్కొన్నారువిధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 125 మంది ఉద్యోగులకు ప్రశంస పత్రాలు ప్రదానం ..ప్రభుత్వ శాఖల స్టాళ్లు ప్రధాన ఆకర్షణ..విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 125 మంది ఉద్యోగులకు ప్రశంస పత్రాలు ప్రదానంవ్యవసాయ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, మహిళా, పిల్లల దివ్యాంగుల వయోవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ( మెప్మా ), తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, ఎస్సీ, ఎస్టీ, బి. సి మైనార్టీ సంక్షేమ శాఖ, జగిత్యాల జిల్లా పోలీస్ మరియు వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లు ప్రజల దృష్టిని ఆకర్షించాయి. సంక్షేమ, ఆరోగ్యం, పింఛన్లు, వ్యవసాయం, విద్య, పౌరసరఫరాల పథకాల అమలు వివరాలు, గణాంకాలు, ఫోటో డాక్యుమెంట్స్ ప్రదర్శించబడగా జిల్లా కలెక్టర్ స్టాళ్లను సందర్శించి శాఖల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు స్టాళ్లను ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, బి. రాజ గౌడ్, ఆర్డీవో మధు సూదన్, కలెక్టరేట్ ఏ.వో షాదబ్ హకీమ్ జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, సమబంధిత కార్యాలయాల సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్



కరీంనగర్, ప్రభాతవార్త : భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయి ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులకు కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక ప్రదర్శనలు: రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. బాలబాలికలు అందరూ ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. దివ్యాంగులకు సహాయ ఉపకారణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకల్లో అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు ఆఫీసులో, కరీంనగర్ క్లబ్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కాళీ చరణ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిఘా నీడలో ప్రయోగ పరీక్షలు

మొదటిపేజీ తరువాయి

విద్యార్థులకు కళాశాలల్లో ప్రయోగశాలలో ప్రయోగ పరీక్షలు ప్రాక్టీస్ చేయించి పరీక్షలకు సిద్ధం చేశారు. ఈ సంవత్సరం ఈ ప్రయోగ పరీక్షలు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో నిర్వహించేలా ఇంటర్ బోర్డు ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో అందుకు అనుగుణంగా పరీక్షల నిర్వహణకు అధికారులు సిద్ధమయ్యారు. కాలేజీల్లో ప్రయోగాలను ప్రాక్టీస్ చేయించేందుకు పరికరాలు సరిపడా లేకపోవడంతో ఇబ్బందులు పడ్డ లెక్చరర్లకు ప్రభుత్వము నిధులు విడుదల చేయడంతో ఇబ్బందులు తొలిగాయి. ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు ప్రయోగ పరికరాలు, రసాయనాల కొనుగోలుకు ఒక్కొక్క కాలేజీకి రూ. 50 వేలు విడుదల చేస్తూ ప్రభుత్వము ఉత్తర్వులు జారీచేసింది. దీంతో ఇబ్బందులు తొలిగాయి. ఫిబ్రవరి 2 నుంచి ప్రాక్టికల్ పరీక్షలకు సైన్స్ విద్యార్థులు హాజరయ్యేందుకు సిద్ధమయ్యారు. ప్రైవేటు కళాశాలలు సెల్ఫ్ సెంటర్లలో పరీక్షలు నిర్వహించుకోవచ్చు. ఇక ప్రయోగ పరీక్షలు నిఘా నీడలో నిర్వహించేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఒక్కొక్క ప్రయోగశాలలో రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాల సమక్షంలో ప్రయోగ పరీక్షలు జరుగుతాయి. వాయిస్, వీడియో రికార్డింగ్ సిసి కెమెరాల్లో అవుతుంది. సీసీ కెమెరాలు ఇంటర్మీడియట్ బోర్డుకు అనుసంధానమై ఉంటాయి. ఈ నేపథ్యంలో పకడ్బందీగా ప్రయోగ పరీక్షలను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు కావలసిన లెక్చరర్లను నియమించారు. బ్యాచుల వారీగా ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి. ఇది ఇలా ఉండగా ప్రయోగ పరికరాలు, రసాయనాల కొనుగోలుకు మంజూరైన నిధులను ఖర్చు చేసేందుకు అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. టెండర్లు పిలిచి పరికరాలు, రసాయనాలు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఫిబ్రవరి 27 నుంచి థియరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలు కూడా సీసీ కెమెరాల నిఘా నీడలో నిర్వహించేందుకు అధికారులు ఇప్పటినుంచే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించారు. పలు రకాల పరీక్షలతో పాటు ప్రీఫైనల్ పరీక్షలు కూడా నిర్వహించారు. ఎంసెట్ కోచింగ్ కూడా ఇచ్చారు. ఎఫ్ ఆర్ ఎస్ అమలు చేయడంతో విద్యార్థులు హాజరు శాతం పెరిగింది. ముందస్తుగానే ప్రచారం నిర్వహించడంతో ప్రభుత్వ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి ఎప్పటికప్పుడు విద్యార్థుల ప్రగతిని వారి తల్లిదండ్రులకు లెక్చరర్లు తెలియజేశారు. కళాశాలకు హాజరు కాని విద్యార్థుల వివరాలను వారి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా తెలియపరచి కళాశాలలకు క్రమం తప్పకుండా వచ్చేలా చర్యలు తీసుకున్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేయడంతో విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాటు హాజరు శాతం కూడా పెరిగింది. పరీక్షలను కూడా పకడ్బందీగా నిర్వహించి మెరుగైన ఫలితాలను సాధించే దిశగా ఇంటర్ విద్యాశాఖ అధికారులు, ప్రిన్సిపల్స్, లెక్చరర్లు చర్యలు తీసుకుంటున్నారు.

# భవిష్యత్ తరాలకు భారత రాజ్యాంగం మార్గదర్శకం

**టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి**

**ఖమ్మం జనవరి 26, ప్రభాతవార్త :**

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఫలితంగా స్వేచ్ఛ జీవులుగా ఉంటున్నామని, ఆనాటి త్యాగధనుల ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పునరాంకితులు కావాలని, వారు చూపిన మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీజేఎఫ్ నిరంతరం పోరాడుతుందని, జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా టీజేఎఫ్ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, యలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపా ధ్యక్షులు పొన్నెబోయిన పానకాలరావు, రేపాక యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.వి. రెడ్డి, సహాయ కార్యదర్శులు మూల జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పులి శ్రీను, ప్రచార కార్యదర్శి నల్లమోతు శ్రీనివాస్, కూరపాటి నరేష్, కమిటీ కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, వెంకట్ పాల్గొన్నారు.

## సామాజిక సర్వే నిర్వహణ

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మండలం శాలపల్లి - ఇందిరానగర్ గ్రామంలో జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సోమవారం




సామాజిక సర్వే నిర్వహించారు. శిబిరంలో ఆరవ రోజు ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎంబాడీ రవి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటా తిరుగుతూ ప్రజల నుండి సమాచారం సేకరించారు. అనంతరం జరిగిన సభలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. తిరుపతయ్య మాట్లాడుతూ విద్యార్థులు మానవ హక్కులను భావితరాలకు అందించాలని అన్నారు. ప్రాథమిక హక్కులు, బాధ్యతల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడిగూటి కిరణ్, లోఖండే రవిందర్, అధ్యాపకులు రాజ కుమార్, సాయి కుమార్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర వైద్యుడు డాక్టర్ చొక్కయ్యకు పురస్కారం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

వైద్య రంగంలో ఉత్తమ సేవలందించిన హుజురాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ బి. చొక్కయ్యకు ప్రభుత్వం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా



పురస్కారం లభించింది. జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన వైద్యశాలలో సివిల్ సర్జన్ పని చేస్తున్న డాక్టర్ చొక్కయ్య అనేక సంవత్సరాలుగా వైద్య రంగంలో సేవలు అందించడంలో ఆయన కృషిని మెచ్చి పురస్కారానికి ఎంపిక చేశారు. కాగా సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. చొక్కయ్యకు పురస్కారం లభించడం పట్ల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నారాయణ రెడ్డి, సివిల్ సర్జన్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, డాక్టర్ రాజమోహన్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## దైవదర్శనానికి వచ్చిన కుటుంబంలో విషాదం

### ఐదు నెలల పాప అనంత లోకాలకి

**మల్యాల /ప్రభాతవార్త**

దైవ దర్శనానికి తన ఐదు నెలల కవలలతో వచ్చిన కుటుంబానికి కొండగట్టు వద్ద విషాదం నెలకొంది,,,,మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు,, సోమవారం ఉదయం 6 గంటలకు ప్రాంతంలో నిర్మల్ జిల్లా కన్నెపల్లి మండలం వీరాపూర్ కు చెందిన దుర్గం శేఖర్ తన భార్య ఇద్దరు ఐదు నెలల కవల పిల్లలతో కలిసి కొండగట్టుకు చేరుకొని, కోనేరు స్నానమాచరించి, ఇద్దరు కవల పిల్లలకు తల్లి పాలు పట్టించి దర్శనానికి గుడిలోకి దర్శనం అనంతరం తిరిగి ఆలయం బయటకు వచ్చేసరికి ఇద్దరు పిల్లలలోని ఒక ఆడ శిశువు ఇలాంటి స్పర్శ ఏడుపు లేకుండా పడుకొని ఉన్నదని, దీంతో ఆందోళన చెంది కొండ కిందికి వచ్చి జగిత్యాల ఆస్పత్రి కి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు పరీక్షి ంచి అట్టిపాప చనిపోయిందని ధ్రువీకరించారని దుర్గం శేఖర్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని, ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు, కాగా, ఇద్దరు ఆడ కవల పిల్లల లో ఒక పసికందు చనిపోవడం పై కొండగట్టులో పలు రకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు, కొండపైకి వచ్చిన వీరి పాప అనంత లోకాలకి వెళ్లడం విషాదం నెలకొలకొనగా, మిస్టరీగా మారింది, అయితే ఈ ఘటన పై పోస్టుమార్టం నివేదిక వస్తే నిజాలు తేలనున్నట్లు భావిస్తున్నారు,

## బాల్య మిత్ర ఆధ్వర్యంలో 77వ గణతంత్ర వేడుకలు

**చిగురుమామిడి,ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండలం రేకొండ గ్రామం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో సోమవారం రోజున బాల్య మిత్ర ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులను శాల్వాలతో గణంగా సత్కారించి 2026 నూతన సంవత్సర



క్యాలెండరు ను ఆవిష్కరణ చేశారు. అనంతరం10 వ తరగతి చదువు చున్న విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, కంపాక్స్ బాక్స్ లను వితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులతో నూతన పంచాయతీ పాలక వర్గం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయలు, బాల్య మిత్ర ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కచ్చితంగా ప్రభుత్వ పాఠశాల లో చదివిపించాలని, అందరం కలిసి ప్రభుత్వ పాఠశాలలను బతికించుకోవాలని బాల్య మిత్ర ఫ్రెండ్స్ అసోసియేషన్ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రేకొండ గ్రామ ప్రజలను కోరారు.

## క్రికెట్ విజేత అల్గునూర్

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

ఒగులాపూర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా అల్గునూర్ నిలిచింది. సోమవారం ఫైనల్ మ్యాచ్ లో ఇందుర్తి, అల్గునూర్ జట్లు తలపడగా.. టాస్ గెలిచిన ఇందుర్తి బ్యాటింగ్ ఎంచుకుంది. 15 ఓవర్లలో 85 పరుగులు చేయగా.. 11 ఓవర్లలో చేధించి అల్గునూర్ విజయం సాధించింది. ఈ



టోర్నిలో 40 జట్లు పాల్గొన్నాయని ఆర్గనైజర్లు అనిల్, నవీన్, రాధాకిషన్, హరీష్, పవన్ తెలిపారు. విజేత అల్గునూర్ జట్టుకు స్పాన్సర్లు గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం స్వామి రెడ్డి మోనిక రెడ్డి రూ. 30వేల నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు. రన్నర్ ఇందుర్తి జట్టుకు రూ. 15వేల నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, క్రీడాకారులు, ఎంపయిర్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ సతుల స్థానం లో పతుల పెత్తనం షురూ

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండలంలో ఇటీవల గెలిచిన నూతన మహిళా సర్పంచుల పతులు తామే సర్పంచ్ లాగా అధికారాన్ని చేతిలో తీసుకుని పెత్తనం చలాయిస్తున్నారనే మాటలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. ఓ గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త తాను చెప్పినట్టు వినాల్సిందే అంటూ కార్యదర్శులను, మండల శాఖలో ఉన్న మహిళా ఉద్యోగులను సైతం బెదిరిస్తున్నట్లుగా, తాను చెప్పింది వినాల్సిందేనని సదరు సర్పంచ్ పతులు అంటున్నట్లు సమాచారం. గ్రామానికి సంబంధించిన సమాచారం ఏదైనా తీసుకోదలిస్తే ఖచ్చితంగా గెలిచిన మహిళా సర్పంచ్ లు మాత్రమే తమను సంప్రదించి తీసుకోవాలని, తమను బెదిరింపులకు గురిచేసి అధికారం మహిళా సర్పంచ్ ల భర్తలకు ఎవరు ఇచ్చారని పంచాయతీ కార్యదర్శులు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామంలో కానీ మండలం లోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో కానీ సాధారణంగా ఎవరైనా ఏదైనా వారి గ్రామాలకు లేదా సంక్షేమ పథకాలకు సంబంధించిన సమాచారం అడిగితే వెంటనే ఇస్తున్నామని సదరు మహిళా ఉద్యోగులు అంటున్నారు. మహిళా సర్పంచ్ ల భర్తలు తమను బెదిరింపులకు, వేధింపులకు గురి చేస్తే కలెక్టర్ కు ఫిర్యాదు చేయటానికి తాము సిద్ధంగా ఉన్నట్లు మహిళా ఉద్యోగులు చెబుతున్నారు.




## వాహన విడిభాగాల కోసం వచ్చి..... పరలోకాలకు

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

నగరంలోని హౌసింగ్ బోర్డ్ సమీపంలో సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరి యువకులు మృతి చెందారు. త్రీ టౌన్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వీణవంక మండలం మామిడాల పల్లికి చెందిన గణేష్ తన ద్విచక్ర వాహనానికి సంబంధించి విడిభాగాల కొనుగోలు కోసం తన స్నేహితుడైన సందీప్ రెడ్డి తో కలిసి కరీంనగర్ కి వచ్చాడు. విడిభాగాలు కొనుక్కొని తిరిగి వెళ్లే గ్రామంలో తీగల వంతెన మీదుగా వెళ్లేందుకు బయలుదేరాడు. వారి ద్విచక్ర వాహనం హౌసింగ్ బోర్డు సమీపానికి చేరుకునేసరికి పక్క దారి నుండి వచ్చిన పాఠశాల బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలయం గణేష్ సందీప్ రెడ్డిలను 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా పరీక్షి ంచిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని నిర్వహించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. గణేష్ తల్లి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన పాఠశాల బస్సు డ్రైవర్ గంధం భాస్కర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ తిరుమల్ తెలిపారు.





## యువకుడు కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**




చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన కక్కెర్ల వివేక్ (20) అను యువకుడు తిమ్మాపూర్ వాగేశ్వరి కాలేజీలో డిగ్రీ చదువుచున్నాడు. 24వ తేది శనివారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో హాల్ టికెట్ తెచ్చుకుంటానని ఇంటి నుండి వెళ్లి నాడు. తర్వాత అతని తల్లి మూడు గంటల సమయంలో ఫోన్ చేయగా చిగురుమామిడిలో ఉన్నట్లు తెలిపినాడు. తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ అయినది. అతని గురించి అతని స్నేహితులను బంధువులను విచారించిన అతని ఆచూకీ తెలియలేదు. అనంతరం వివేక్ తల్లి కక్కెర్ల సబిత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అతని ఆచూకీ తెలుసుకొనుట గురించి విచారణ జరుపుచున్నట్లు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**మానకొండూర్, ప్రభాతవార్త:**

మానకొండూరు మండలంలో సోమవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ , ప్రైవేట్ కార్యాలయం, విద్యాసంస్థలు, ప్రాథమిక సహకార సంఘాలు, కుల సంఘ భవనం ఎదుట, గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేసి వేడుకలను జరుపుకున్నా రు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మొదటిసారిగా ఆయా గ్రామాల సర్పంచులు జాతీయ జెండాను ఎగరవేశారు. వేడుకల సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు, యువకులు పాల్గొన్నారు.




# పట్టణంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**కనుల పండగ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

కోరుట్ల, ప్రభాతవార్త

భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోరుట్లలో సోమవారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, ప్రెస్ క్లబ్ వద్ద కోరుకునే నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సింగరావు, పోలీస్ స్టేషన్లో సీఐ, ఎస్ఐలు సురేష్ బాబు, చిరంజీవి, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ రవీందర్, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణ చైతన్య,




ఎంఆర్సి లో ఎంఈఓ గంగుల నరేష్ లతోపాటు పలు ప్రభుత్వ కార్యాలయాలల్లో జాతీయ జెండాలను ఎగురవేసి గణతంత్ర వేడుకలను వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక బస్టాండ్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావు, తిరుమల గంగాధర్ జండా ఎగరవేశారు. పద్మశాలి సంఘం, చేనేత సహకార, గౌడ, ట్రాక్టర్, వ్యాన్, ఆటో, మెకానిక్, ఎల్ఐసి, ఆనంద్ నగర్, తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం, తెలంగాణ పెన్షన్ అసోసియేషన్ వృద్ధుల సంఘం, కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ పార్టీలతోపాటు పలు యువజన సంఘాల నాయకులు ఆయా కార్యాలయాల్లో జెండాలు ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పార్టీల నాయకులు, కుల, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూరు భాషా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని హాజీపూర లో నూరు భాషా సంఘ నూతన కార్యవర్గం సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘ ప్రెసిడెంట్ మహమ్మద్ సాదిక్, వైస్ ప్రెసిడెంట్ షాదుల్లా సాబీర్, కార్యదర్శిగా చాంద్ పాషా, కోశాధికారి సలావుద్దీన్, అటెండర్ షరీఫ్, సలహాదారులు చోటే మియా, రఫీ, కాశీం, యాకూబ్, మునీర్లు ఎన్నికయ్యారు.

## గణతంత్ర దినోత్సవ వేళ ప్రాణదానం

**మానవత్వానికి అద్దం పట్టిన యువకులు**

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన ఆర్మూర్ లక్ష్మి అనారోగ్యంతో కరీంనగర్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స సమయంలో అత్యవసరంగా రక్తం అవసరమని కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్న యువకులు వెంటనే స్పందించి ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేయడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా సంకుల ప్రవీణ్ రాజా 11వసారి రక్తదానం చేయగా, బండి ప్రదీప్, కంచి అశోక్ మొదటిసారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. 77వ గణతంత్ర దినోత్సవం రోజున రక్తదానం చేయడం ఎంతో గర్వంగా, ఆనందంగా ఉందని రక్తదాతలు ప్రదీప్, ప్రవీణ్ రాజా, అశోక్ పేర్కొన్నారు. అత్యవసర సమయంలో ఒక ప్రాణాన్ని కాపాడేందుకు ముందుకు రావడం నిజమైన దేశభక్తి అని వారు అభిప్రాయపడ్డారు. ఈ సంఘటన యువతలో సేవా భావనను పెంపొందిస్తూ, రక్తదానం యొక్క ప్రాముఖ్యతను మరోసారి చాటిందని గ్రామస్తులు కొనియాడారు.

## మాదాపూర్ కాలనీలో ఉచిత రక్త పరీక్షల శిబిరం విజయవంతం

**ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని 3వ వార్డులోని మాదాపూర్ కాలనీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాదాపూర్ కాలనీలో ఎన్నం రాజశేఖర్ సౌజన్యం తో ఆక్వాట్స్ పాత్ లాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. ఎవరు శిబిరంలో 200 మంది పైగా కాలనీ వాసులకు ఉచితంగా రక్త పరీక్షలు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎన్నం రాజశేఖర్, లావణ్య మాట్లాడుతూ ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన మహిళ మణులు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్త పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఎన్నం ఎర్రయ్య, వాజిద్, శ్రీనివాస్, షకీర్, హబీబ్, శేఖర్, మని, సతీష్, మహేష్, సుమన్, గణేష్, రాకేష్, లయ, శిరీష, హారిక, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలికి మిత్రుల ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాత వార్త,



చొప్పదండి పట్టణంలోని విద్యా భారతి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు తన పదవ తరగతి స్నేహితురాలికి ఆర్థిక చేతను అందించి ఆ కుటుంబానికి తామున్నామని భరోసాను కల్పించారు ఈ మేరకు విద్యా భారతి ఉన్నత పాఠశాలలో 1994 95 విద్యా సంవత్సరంలో ఉన్న స్నేహితురాలు కల్పన సక్సేన తన భర్త అకాల మరణం చెందడంతో బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని దేశాయిపేట గ్రామాన్ని సందర్శించి పదో తరగతి మిత్రులు సంతాపం ప్రకటించి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి తామున్నామని భరోసా కల్పిస్తూ 25000నగదును అందజేశారు. భవిష్యత్తులో తమ కుటుంబానికి పదోతరగతి బృందం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్ పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి మునిగాల సాయి కృష్ణ ఆర్ఎంపి తాళ్లపల్లి గంగయ్య గౌడ్ తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు సంభోజి శేఖర్ తదితరులు పాల్గొన్నారు. కొట్టే అశోక్ ఆధ్వర్యంలో ఈ నగదును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో ఆదాని సిమెంట్ సూపర్ ఎక్స్పో

చొప్పదండి ప్రభాతవార్త,




చొప్పదండి పట్టణంలోని శ్రీకృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఆదని సిమెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సూపర్ ఎక్స్పోకార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రశంస పత్రాలను పరీక్ష ప్యాడులను ఎమ్మెల్యే మడిపల్లి సత్యం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లయ్య మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ శంబయ గౌడ్ మేడి సిమెంట్ డీలర్ మహేశుని కుమార్ ఆదోని సిబ్బంది శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగం తోనే ప్రజలకు శాంతి భద్రతలుఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త,

రాజ్యాంగం తోనే ప్రజలకు శాంతి భద్రతలు కలుగుతున్నాయని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లయ్య అన్నారు ఈ మేరకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మువ్వన్నెల జెండా ఎగురవేసి మాట్లాడారు భారత రాజ్యాంగానికి ప్రపంచంలోనే గుర్తింపు ఉందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు జిల్లా అధికార ప్రతినిధి కొట్టె అశోక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు మహిళలు పాల్గొన్నారు. టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్లో చేరిన మహేష్ ని సంధ్య మల్లేశం దంపతులను పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పారు పార్టీ కోసం అంకితభావంతో కృషి చేయాలని సూచించారు.

## భీమారం మండలం అంతట ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలం అంతటా ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామాల నుంచి మండల కార్యాలయాల వరకు ప్రతి చోటా జాతీయ జెండాలు ఎగిరిపడగా దేశభక్తి వాతావరణం వెల్లివిరిసింది. ప్రత్యేక విశేషంగా, ఇటీవల నూతనంగా ఎన్నికైన 13 మంది గ్రామ సర్పంచులు తొలిసారిగా తమ తమ గ్రామాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధులుగా బాధ్యతలు చేపట్టిన తొలినాళ్లలోనే గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని ప్రజలతో మమేకమవుతూ రాజ్యాంగ విలువలను వివరించడం విశేషం. అనంతరం గ్రామ ప్రజలకు మిఠాయిలు పంచి, గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యత, భారత రాజ్యాంగ విశిష్టత, ప్రజాస్వామ్యంలో పౌరుల పాత్రపై అవగాహన కల్పించారు. మండల ఎమ్మార్వో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. భీమారం మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో కూడా జెండా ఆవిష్కరణతో పాటు సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందించేందుకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల ద్వారా భీమారం మండలంలో గణతంత్ర దినోత్సవం కేవలం ఒక అధికారిక కార్యక్రమంగానే కాకుండా, ప్రజల్లో రాజ్యాంగ చైతన్యాన్ని, దేశంపై ప్రేమను పెంపొందించే సామాజిక కార్యక్రమంగా మారిందన్నారు. పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు అందుకున్న ఆదిరెడ్డి నవీన్

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి మండల ంలోని కల్లకుంట గ్రామంలో పంచా యితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఆదిరెడ్డి ఉత్తమ ఉద్యోగిగా ఎంపికై ప్రశంసా పత్రాన్ని అందుకు న్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా ఆయనకు ఈ ప్రశంసాపత్రం అందజేశారు. కొండాపూర్ గ్రామంలో విద్యుత్ శాఖలో లైన్మన్గా విధులు నిర్వహిస్తున్న చంటి నవీన్, అన్మన్గా పనిచేస్తున్న రాకేష్ లకు సూపరిండెంట్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అంజుమ, ఎంపీవో నీరజలతో పాటు ఇతర ఉద్యోగులు ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను అభినందించారు.

# టీయూడబ్ల్యూజేఐజేయు నూతన కార్యవర్గం ఎన్నిక

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ పట్టణంలోని టియుడబ్ల్యుఐజేయు నూతన కార్యవర్గాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి,ఉపాధ్యక్షుడు గడ్డల హరికృష్ణ,కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో టీయూడబ్ల్యుజే ఐజేయు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది..అధ్యక్షులుగా గుర్రాల వేణుగోపాల్,ఉపాధ్యక్షులుగా వాసరి రవి,ప్రధాన కార్యదర్శిగా నాగమల్ల శ్రీకర్,సహాయ కార్యదర్శిగా గంగాధర్ సురేష్,కోశాధికారిగా మచ్చ శేఖర్,కార్యవర్గ సభ్యులుగా వాసం లింబాద్రి,అనుపురం లింబాద్రిగౌడ్, తీగుల్ల గోపి,ఎద్దండి జితేందర్, ఒరుగంటి భీమరాజు,అందే రంజిత్ కుమార్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజేఐజేయు జిల్లా కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి రఘుపతి,పాత్రికేయులు సింగిడి శంకర్,ఎనుగంటి రవి,పటేల్ నరేందర్, బొంగోని శ్రీనివాస్,సింగని శ్యాంసుందర్, ఉరుమడ్ల సంజీవ్, మామిడిపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**- పారక్విట్ గడ్డి మందు నిషేధానికి గ్రామస్తుల ఏకగ్రీవ ప్రతిజ్ఞ**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ చర్లపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి.ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేకంగా!!ఉచిత ఆరోగ్య శిబిరం,ప్రాణాంతకమైన!!పారక్విట్ గడ్డి మందు!!దుష్ప్రభావాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.డాక్టర్ మర్రి మహేశ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మేడిపల్లి వనిత ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసి.గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సలహాలు అందించారు. అనంతరంవ్యవసాయంలో వాడే పారక్విట్ గడ్డి మందు అత్యంత విషపూరితమని,దీనికి విరుగుడు లేదని డాక్టర్ మహేశ్ రెడ్డి వివరించారు.దీని వాడకం వల్ల ప్రాణాపాయం సంభవించే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులను హెచ్చరించారు.సదస్సు అనంతరం సర్పంచ్ వనిత ఆనంద్ రెడ్డి పిలుపు మేరకు,గ్రామ ప్రజలందరూ ఐకమత్యంగా!!పారక్విట్ గడ్డి మందును నిషేధించాలని, దానిని వాడబోమని ఏకగ్రీవంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుమాల సుమన్,వార్డు సభ్యులు ఇమ్మడి విజయ్,బాలుసాని విజయ,బాలుసాని స్వరూప,కోల రాజిరెడ్డి,బొమ్మెన రాజేందర్,మాజీ సర్పంచ్ దుమాల తిరుపతి,పంచాయతీ కార్యదర్శి మోనిక,ఏఈఓ వరుణ్ ఇతర గ్రామ పెద్దలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ బాలపల్లి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ గుంటి గంగారం తల్లి ఎల్లమ్మ ,బుర్ర నరసవ్వ మరణించగా వారి కుటుంబ సభ్యులను సోమవారం రోజుజగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరామర్శించారు వెంట మాజీ ఏఎంసి ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు నాయకులు గుంటి రవి గంగారెడ్డి నాగిరెడ్డి గంగారెడ్డి చిన్నన్న రాకేష్ గంగాధర్ సత్యనారాణ గంగరాజం శశి కుమార్ రాజేశ్వరమ్మ నాయకులు తదితరులు ఉన్నారు.

# కండ్లపల్లిలో ఘనంగా గణతంత్ర వేడుకలు,విద్యార్థులకు అండగా గ్రామ యువజన

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:




భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి.జెండా ఆవిష్కరణ అనంతరం గ్రామ యువకులు తమ సామాజిక బాధ్యతను చాటుకుంటూ విద్యార్థుల భవిష్యత్తుకు భరోసానిచ్చే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు విద్యా పట్ల ఆసక్తిని పెంచే ఉద్దేశంతో,గ్రామ యువకులు అందరూ కలిసి సుమారు 20 మంది విద్యార్థులకు అవసరమైన!!నపుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు,పెన్సిళ్లను!!పంపిణీ చేశారు. నేటి బాలలే రేపటి పౌరులని,వారికి అండగా నిలవడం తమ బాధ్యత అని యువత ఈ సందర్భంగా చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్!!బాలే రవి, ఉపసర్పంచ్!!వందా శేఖర్ రావు!!పాల్గొని యువత చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ సేవా కార్యక్రమంలోబాల రంజిత్ కుమార్,దొనకొండ సాయి కృష్ణ, దగ్గర్ల రవి చందు, సుంకం సుమన్, సుంకం అనిల్, సుంకం రాజు, కచ్చకాయల మధు, కోలా రాకేష్, బొమ్మన ప్రవీణ్ కుమార్, బొల్లం రాజు, దొనకొండ మురళీకృష్ణ, మోతే సాహిత్, బొల్లం ప్రవీణ్, పసుల శేఖర్, తాటికంటి శరత్, బదనపల్లి మల్లేష్, బొమ్మన సుశాంత్, లోకిని నవీన్, అభిషేక్, దండు కళ్యాణ్, కత్తి కళ్యాణ్, ఐదవ వార్డ్ మెంబర్ జోన్ పెల్లి వినోద్, బుర్ర సురేష్, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం అని,ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించి విద్యార్థుల ఉన్నత చదువులకు సహకరించాలని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు వితరణ చేసిన రాజేందర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణం లోని పురాణిపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల కోరిక మేరకు సోమవారం క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జగిత్యాల ప్రెస్ క్లబ్ టీ యు డబ్ల్యు జె (ఐజేయు) అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి తన సొంత ఖర్చులతో విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలో ఉండే మంచి నడవడిక అలవర్చుకోవాలని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని వారికి ఏ రంగంలో ఆసక్తి ఉంటే ఆ రంగం పై దృష్టి కేంద్రీకరించి ఉపాధ్యాయుల బోధనలను సలహాలను, సూచనలను పాటిస్తూ ముందుకెళ్లాలని అప్పుడే జీవితం లో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు అన్నారు. తల్లిదండ్రుల మాటలకు గౌరవిస్తూ క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ ఉన్నత మార్కులు సాధిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేర్కొన్నారు . తర్వాత విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతుల్ని ఆకర్షింప చేశాయి..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, ఉపాధ్యాయులు చంద్ర శేఖర్, రామకృష్ణ , కృష్ణయ్య, రమణాచారి, మంజుల వాణి, విజయ లక్ష్మి అడ్వకేట్ రేపల్లె హరికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏడవ రోజు చేరిన భాగవత సప్తహాసం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జిల్లా కేంద్రం గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో, భాగవత సప్తాహ, ప్రవచన కర్త, అభినవ శుక, భాగవత భాస్కర, బిరుదాంకితులు, బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మచే, శ్రీ శివ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం,ఈరోజు 7,వ,రోజుకు చేరింది. బ్రహ్మశ్రీ భాస్కరశర్మ శివ మహా పురాణంలోని, అనేక ఘట్టాలతో బాటు, పురాణాల్లోని చాలామందికి తెలియని ఎన్నో నూతన విషయాలను కూలంకశంగా, పర్యాయ పదాలను, ఉపయోగించి చక్కని ఉపమానాలతో,పండిత పామరులకు సైతం అర్థమయ్యే రీతిలో వివరిస్తున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను కూడా బుర్ర భాస్కర్ శర్మ ఈ ప్రవచనం కార్యక్రమం ఆరంభానికి ముందు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశాన్ని కాపాడేది మన జెండా నే అని అన్నారు. మనదేశంలోనే పౌరులే కాదు జంతువులు సైతం దేశభక్తి కలిగి ఉన్నాయని, ఝాన్సీ లక్ష్మీ బాయి యుద్ధం చేసేటప్పుడు గుర్రం కాలు విరిగితే విరిగిన కాలు తోనే యుద్ధంలో పాల్గొని గోడ దూకి ఝాన్సీ లక్ష్మీ బాయిని బసకు చేర్చాకనే ప్రాణాలు విడిచిందని, ఆ గుర్రం దేశభక్తి మరచిపోలేనిదని, ఉద్ఘటించారు. గంగేయుడు, దేవ వ్రతుడు, తదితర పేర్లతో పిలువబడుతున్న భీష్మ పితామహుని వృత్తాంతాన్ని హృదయాలకు హత్తుకునే విధంగా చెప్పారు. ఏ వేడుక చేసుకున్నా ఉమ్మడిగా చేసుకున్నప్పుడే బాగా ఉంటుందని, విడిగా చేసుకుంటే చూ పరు లకు బలహీనత స్ఫురిస్తుందని, అన్నారు. అమ్మానాన్న తర్వాత స్థానం అన్నకు దక్కుతుందని, అమ్మలోని మొదటి అక్షరం నాన్నలోని చివరి అక్షరం కలిపితే అన్న అవుతుందని, కుటుంబంలో అమ్మానాన్న తర్వాత స్థానం అన్నకే ఇవ్వాలని అన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ మహా అన్న ప్రసాదం అందించారు. దాదాపు 1500 మంది అన్న ప్రసాదం స్వీకరించారు. అన్న ప్రసాద సేవలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్,బట్టు రాజేందర్ ఆధ్వర్యంలో 45:మంది సత్యసాయి సేవా సమితి సభ్యులు సేవలందించారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గుంటి జగదీశ్వర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, కార్యక్రమ నిర్వాహకులు, నరేందుల అమర్, చంద్రకళ, ఊటూరి భాస్కర్, గంగ, ఊటూరి శంకర్రావు, ఉమాదేవి, ఊటూరి లక్ష్మీ నరసింహారావు, శ్రీలత, ఊటూరి వేణుగోపాల్, విజయ వాణి, ఊటూరి హరీష్, కళ్యాణి, ఊటూరి గణేష్,శ్రీ వాణి, ఊటూరి మహేష్, విద్య, కొత్తపెల్లి శ్రీనివాస్ భవాని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం తెలిపారు.

# బీర్ పూర్ మండలం లో ఘనంగ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం కేంద్రంలో తహసీల్దార్ సుజాత, డిటి శ్రీనివాస్, ఆర్ ఐ శ్రీనివాస్, అర్ ఐ రాహుల్, మండల పరిషత్ ఆఫీసులో మండల ప్రత్యేక అధికారి రామ చందర్,ఎంపీడీఓ భీమేష్, ఏం పీ ఓ మధు సుధన్, పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ రాజు, వ్యవసాయ శాఖా అధికార ఆఫీసులో ఏవో తిరుపతి , ఏఈఓ వినోద్, శిరీష, మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ నాగభూషణం, సహకార సంఘాల్లో , ఇన్చార్జి అధికారులు, మహిళా సంఘ భవనంలో ఏపీఓ ప్రమీల, తిరుపతి లు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నూతన గ్రామ సర్పంచ్లు , కార్యదర్శులు, మండలంలోని అన్ని బ్యాంకుల బ్యాంకు మేనేజర్లు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో హెచ్ ఎం లు, మండలంలోని వివిధ సంఘ భవనాలలో సంఘ అధ్యక్షులు జాతీయ పతాకావిష్కరణ చేశారు.విద్యార్థి, విద్యార్థినులకు బహుమతులు, స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని అన్ని పాఠశాలల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులంతా దేశభక్తి గేయాలతో అందమైన నృత్యాలతో అభిమానం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అద్భుతమైన ఆంగ్ల వ్యాకరణ ఉపన్యాసాలతో ప్రజలందరి అభిమానం చూరగొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## బిజెపి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని**

భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని సోమవారం పార్టీ కార్యాలయం దామన్న ఇంటి వద్ద బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని మాట్లాడుతూ 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిదన్నారు. మన దేశం ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ అవతరించిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. రాజ్యాంగం అమలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారధ్యంలోని కమిటీ రూపొందించిన రాజ్యాంగం జనవరి 26న అమలులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, గుంటుక సదాశివం, చింతల శ్రీకర్ గౌడ్, పట్టణ ప్రధాన కార్య దర్శిలు సుంకేటి విజయ్, కుడుకల రఘు, కొండ్లపు శ్రీనివాస్, ఇల్లెందుల కృష్ణమాచారి, శంకర్ గౌడ్, తోకల సత్యనారాయణ, సుంకే అశోక్, బొడ్ల నాగేష్, సత్యనారాయణ గౌడ్, బొడ్ల ఆనంద్, కొయ్యల లక్ష్మణ్, జుంగుల



అనిల్ గౌడ్, దొంతుల చిన్న రాజు, మద్దెల లావణ్య, తప్పెట రజిని, వరలక్ష్మి, సోమిరెడ్డి సునీత, అరిసె మురళి, రమేష్ యాదవ్, బొడ్ల నరేష్, కలిగోట శ్రీకాంత్, జెట్టి రూపేష్, నూనె క్రాంతి, సాయి ప్రసాద్, బొడ్ల గౌతం, దండకే నరసయ్య, పాంపట్టి ఆనంద్, తల్లోజు భాస్కర్, అరిగెల రాకేష్, గుంటుక హనుమాన్లు, భోగ దత్తు, భీమనాథ్ విజయ్, శ్రీనివాస్, కోయిల్ కర్ లింగేశ్వర్, కలాలి రాజారెడ్డి రాజయ్య, నరేష్, రాందాస్ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**



మెట్ పల్లి పట్టణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ టీ.మోహన్ తన సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి సంబరాలు జరిపారు. అలాగే వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని విజ్ డమ్ గ్రామర్ హై స్కూల్ లో గణతంత్ర దినోత్సవ





వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు వివిధ జాతీయ నాయకుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు విద్యార్థులు ఆడి పాడారు. అనంతరం కరస్పాండెంట్ ఏవి రామారావు విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో శానిటేషన్ ఇంచార్జి కి సన్మానం

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**



మెప్మా విభాగం లోని మహిళా సమైక్య సంఘ సభ్యుల ఆధ్వర్యంలో సానిటేషన్ విభాగంలో ఇన్చార్జిగా సేవలందిస్తున్న ముజీబ్ ను మున్సిపల్ కమిషనర్ టి మోహన్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ పట్టణంలో సానిటేషన్ విభాగంలో చురుకుగా పనిచేస్తున్న ముజీబ్ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి మహిళా సంఘ సభ్యులు సన్మానం చేయడానికి ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ నాగేశ్వరరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, టీఎంసీ సోమిడి శివకుమార్, మహిళా సమైక్య సంఘ సభ్యులు చెరుకూరి పద్మ, బబ్బురి లక్ష్మి, సంఘ సభ్యులు, మహిళలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి మార్గ నిర్దేశం రాజ్యాంగం

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు.**

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** భారత దేశం గణతంత్ర దేశంగా అవతరించిన నుండి దేశానికి మార్గ నిర్దేశం రాజ్యాంగం అని కాంగ్రెస్ పార్టీ



నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.పట్టణంలో 77వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా సోమవారం జువ్వాడి భవన్ లో నర్సింగరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈసందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ..రాజ్యాంగం స్వేచ్ఛ,న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే మూల సూత్రాలతో నడుస్తోందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు జెట్టి లింగం, తిపిరెడ్డి అంజిరెడ్డి, నాయకులు ఆకుల లింగారెడ్డి,ఎర్రోళ్ల హన్మాండ్లు యాదవ్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్,ముఖీమ్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శికి కలెక్టర్‌చే ప్రశంశా పత్రం

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



మండలంలోని వెల్లుల్ల మేజర్ గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి నారాయణకు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ చేతుల మీదుగా సోమవారం ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విధి నిర్వహనలో అంకిత భావంతో పని చేసిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంస పత్రాలు అందచేయగా..నారాయణ విధి నిర్వహణలో పని తీరు పట్ల ప్రశంశా పత్రం అందుకోవడం పట్ల గ్రామ సర్పంచ్ గూడూరు తిరుపతి, తోటి ఉద్యోగులు అభినందిస్తూ,హర్షం వ్యక్తం చేశారు.

## రాజ్యాంగ విలువలు కాపాడాలి

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవం కేవలం పండగ మాత్రమే కాదని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం,ముఖ్యంగా రాజ్యాంగ విలువలు ప్రతీ ఒక్కరూ కాపాడాల్సిన బాధ్యత కలిగి ఉండాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలో సోమవారం 77వ గణతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ఎమ్మెల్యే సంజయ్ జాతీయ జెండా ఆవిష్కరించగా..ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పతాకావిష్కరణ లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..భారత రాజ్యాంగం నిర్మాణానికి ప్రజాస్వామ్యమే పునాది అని,ప్రజల కోసం,ప్రజల ద్వారా,ప్రజల చేత పాలనను అందించడానికి రాజ్యాంగం మార్గ నిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమం లో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సాజిద్ అహ్మద్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్ రావు,నాయకులు పూదరి సుధాకర్ గౌడ్,ఒజ్జెల బుచ్చిరెడ్డి,బర్ల రమేష్,జిమ్ జావిద్,ఒజ్జెల శ్రీనివాస్,గజం రవి,అంగడి పురుషోత్తం, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ లీగ్ ఫైనల్ మ్యాచ్ బహుమతుల ప్రదానోత్సవం

**పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.**

**మల్లాపూర్,ప్రభాతవార్త:** మల్లాపూర్ మండల కేంద్రంలోని ఎంపీ ఎల్ 4 ఫైనల్ మ్యాచ్ కు ముఖ్యఅతిథిగా సోమవారం రోజున స్థానిక ఎమ్మెల్యే సంజయ్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధ్నాన చేశారు. క్రీడాకారులను ఉత్సాహపరిచేలా విన్నర్, రన్నర్అప్ టీమ్‌లకు ప్రైజ్ మనీని స్వయంగా స్పాన్సర్ చేసి క్రీడాప్రోత్సాహానికి ఎమ్మెల్యే తన వంతు సహకారం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ, గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని, ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణతో పాటు నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని పేర్కొంటూ, యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుకు రావాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, యువకులు పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు.

# సిరిసిల్ల వార్త



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా క్యాంప్ కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరీమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బిగితే పోలీస్ ల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ భక్తి గీతాలపై విద్యార్థుల నృత్యాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**స్టాళ్లు.. శకటాలు..**

పోలీస్ శాఖ, చేనేత జౌళి శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, అగ్నిమాపక శాఖ, ఎస్డీఆర్ఎఫ్, వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో తమ తమ శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్ళను ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు . దివ్యాంగుల కోసం స్కూటీ రెట్రోఫిటెడ్ మోటరైజ్డ్ 17,!!పలువురు విద్యార్థులకు ల్యాప్ టాప్, 5జీ స్మార్ట్ ఫోన్ పంపిణీ చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంఘ రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. ఉత్తమ శకటాలు ప్రదర్శించిన శాఖల అధికారులు, విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా విచ్చేసిన అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఇటీవలే మన జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు అందరి సహకారంతో సజావుగా నిర్వహించుకున్నాము . నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామ పంచాయతీల వికాసంగ్రామ పంచాయతీలలో పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ 1 వేయి 203 మంది మల్టీ పర్పస్ వర్కర్లను నియమించి, ప్రతి నెలా రూ.9500/ చొప్పున చెల్లించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 9 నూతన జీపీ భవనాలు నిర్మించడం జరిగిందన్నారు. మునిసిపాలిటీల వికాసంసిరిసిల్ల, వేములవాడలో జంక్షన్ల సుందరీకరణ, వివిధ వార్డులలో ఆధునిక మరుగుదొడ్లు, డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతున్నది అన్నారు . అమృత్ 2.0 పథకం క్రింద మంచి నీటి సరఫరా అభివృద్ధి పనులు కూడా చేయడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ , అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, డీ ఎస్ పీ నాగేంద్రచారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## .ప్రభుత్వ పాఠశాలకు విరాళాల వెల్లువ

**..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండలం తాడూరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన సమావేశంలో దాతలు పాఠశాల అభివృద్ధికి విరాళాలు అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి రూ.1.50 లక్షల వ్యయంతో గ్రామానికి చెందిన చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ రిటైర్డ్ ఆఫీసర్ పుప్పాల వెంకటరమణారావు తన తండ్రి పుప్పల నరసింహారావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులతో కలిసి పాఠశాల ఆవరణలో వేదికను నిర్మించారు. అంతేకాకుండా వెంకటరమణారావు, సురభి నవీన ల చొ రవతో అర్బన్ బ్యాంక్ సిరిసిల్ల సౌజన్యంతో ప్రాథమిక పాఠశాలకు రూ.35 వేల విలువ గల టీవీని అందజేశారు. పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి పుప్పల జితేంద్రరావు రూ.20 వేల నగదును అందజేశారు. పుప్పాల సందీప్ పాఠశాల గ్రంధాలయానికి అవసరమైన పుస్తకాలను అందిస్తానని అన్నారు. అలాగే గుడ్ల అరవింద రవి లు పదవ తరగతి స్కూల్ టాపర్ కి రూ.10 వేల నగదు అందజేశారు. పదవ తరగతిలో టాపర్ కి ప్రతి సంవత్సరం అందిస్తానని



ప్రకటించారు. ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి ముకుందం పదవ తరగతి లో మొదటి స్థానం పొందిన విద్యార్థులకు రూ.3 వేల నగదు బహుకరించారు. పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ అవర్స్ లో అల్పాహారం అందించేందుకు కోత్వాల్ వామన్ కుమార్, నగునూర్ శేఖరు లు రూ.2 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి మల్ల సదానందం, ఉపసర్పంచ్ కోస్ని శ్రీధర్, పాలకవర్గ సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్లు రోడ్డ వాని, రేవతి,హెచ్ఎంలు బూర రవీందర్, శ్రీకాంత్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రజాప్రతినిధులకు జాతీయ చిహ్నం బహూకరణ



**..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

తంగళ్లపల్లి మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నూతన ప్రజాప్రతినిధులకు గ్రామ యువకులు జాతీయ చిహ్నాన్ని బహుకరణ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లతో పాటు వార్డు మెంబర్లకు భారత జాతీయ చిహ్నాన్ని బహూకరించి అభినందనలు తెలిపారు. అనంతరం సర్పంచ్ మోర లక్ష్మీ మ్రరాజం, ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి లు మాట్లాడుతూ యువత ఈ విధంగా జాతీయ పండుగలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జల సాయి కృష్ణ, బొల్లారం కరుణాకర్, పసుల విజయ్ కుమార్, చుక్క రామస్వామి, పసుల అజయ్, బందారం ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు లో జిల్లా జడ్జి జనరల్ ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం నినాదంతో బ్రిటిష్ కబంధహస్తాల నుంచి స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ నేతృత్వంలో నాయకులు పోరాటం చేసి స్వాతంత్రం సాధించుకున్నామన్నారు. టిఆర్ఎస్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మాజీ జెడ్పి చైర్ పర్సన్ అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్ర స్టాల్ ఏర్పాటు

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**

జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా నేత కళాకారుడు హరిప్రసాద్ చేనేత వస్త్రల స్టాలును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ , జిల్లా ఎస్పీ మహేష్ బిగితే పరిశీలించారు. అనంతరం వారికి అగ్గిపెట్టెలు శాలువాను అందజేశారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారము గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాలలోని ప్రభుత్వ, ప్రవేట్ స్వచ్ఛంద సంస్థలలో జాతీయ పథకాన్ని ఎగురవేశారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ మారుతి రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అనుముల రాజేందర్, స్థానిక గాంధీ, అంబేద్కర్, మేజర్ గ్రామపంచాయతీ నందు గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ కొమిరిశెట్టి విజయ, పోలీస్ స్టేషన్ నందు ఎస్సై అనిల్ కుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మ్మ, కాంగ్రెస్ బిజెపి, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు హమీద్, కోడె రమేష్, పాప గారి వెంకట స్వామి గౌడ్ లు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.

## ఉత్తమ ప్రతిభ కనపరిచిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేసిన ఇంచార్జ్ కలెక్టర్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరీమ అగ్రవాల్ జెండాను ఆవిష్కరించి అనంతరం జిల్లా అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఉత్తమ ప్రతిభ చూపిన వివిధ శాఖలకు చెందిన 273 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అధికారుల తదితరులు పాల్గొన్నారు

## మండలములోఊరూర జెండా పండుగ వేడుకలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

ఇల్లంతకుంట మండల కేంద్రముతో పాటు అన్ని గ్రామాల్లో 77 వ ఘన తంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఫారూక్, రక్షక భట నిలయములోఎస్ ఐ అశోక్ జెండా ఆవిష్కరించారు. అంతే కాకుండా అన్ని శాఖల అధికారులు, ఆయా పార్టీల అధ్యక్షులు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అన్ని గ్రామాల్లోనూతనంగా ఎన్నికైన సర్పంచులు జెండా కార్యక్రమంలో పాల్గొని ఆవిష్కరించారు.

## పాఠశాల అభివృద్ధికి బిఆర్ఎస్ నేత భాస్కర్ పదివేల రూపాయల చెక్కు అందజేత.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.తంగళ్ళపల్లి మండలం గోపాల్ రావు పల్లె గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నేత, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పదివేల రూపాయల చెక్కు అందజేశారు. ఈ మేరకు బర్త్డే పేరిట వృధా ఖర్చులు చేయకుండా పాఠశాల అభివృద్ధికి సాయం అందించాలనే ఆలోచనతో పాఠశాల అభివృద్ధి కోసం తన జన్మదినాన్ని పురస్కరించుకొని పదివేల రూపాయలు అందిస్తా అని మాట ఇచ్చి ఆ మాట ప్రకారం పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారంగా ఈరోజు పది వేల రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రేమ్, ఉప సర్పంచ్ ఎల్లం, వార్డ్ మెంబర్లు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగం ఎంతో గొప్పది

## రాజ్యాంగం స్వేచ్ఛ సమానత్వం కల్పించింది

## ప్రతి ఒక్కరు హక్కులతో పాటు బాధ్యతలు కలిగి ఉండాలి

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్ల ప్రతి పౌరుడికి సమానత్వం స్వేచ్ఛ న్యాయం అందించిందని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుఎల్లాల రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తహసిల్ చౌరస్తాలో గల జగిత్యాల ప్రెస్ క్లబ్ ( టి యు డబ్ల్యు జే ఐజేయు) లో జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన రాజ్యాంగ విలువలు పాటిస్తూ దేశాన్ని ముందుకు నడిపించాలని అన్నారు. మనకు రాజ్యాంగం హక్కులతో పాటు కర్తవ్యాలను కూడా నేర్పిస్తుంది అన్నారు1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని ఆ రోజు నుంచి ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందన్నారు. రాజ్యాంగ హక్కులతోనే బాధ్యతలు నిర్వహించడంతో దేశంలో అభివృద్ధితోపాటు, స్వేచ్ఛతో జీవిస్తున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జె ఐ జే యు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, , అనుబంధ సంఘ సభ్యులు టీవీ సూర్యం, ఆదిల్ , సీనియర్ పాత్రికేయులు ముక్క వేణుగోపాల్, పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి బోయినపల్లి శ్రీధర్ రావు, సంయుక్త కార్యదర్శి గాజుల మహేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడర్ల రంజిత్ కుమార్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, కల్లెడ హరీష్ , సామ మహేష్, వాసం రఘు కుమార్, మహమ్మద్ సాబీర్ అలీ, కటుకూరు సంతోష్ కుమార్, దిండిగాల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, ఉపాధ్యక్షులు హైదర్ అలీ, సంయుక్త కార్యదర్శి గుర్రం చంద్రశేఖర్ చింత నరేష్,, కార్యవర్గ సభ్యులు తాండ్ర శంకర్ గౌడ్ మనోజ్ నరేష్ శ్రీకాంత్ జర్నలిస్టులు ప్రదీప్, జిల్లా సత్యం, లక్ష్మారెడ్డి, హనుమంతు పటేల్ ప్రవీణ్ ఫజల్ సిరిసిల్ల రాజేందర్ శర్మ, మోసిక్, ఈక్రముద్దీన్, రమేష్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన గొప్ప పత్రం భారత రాజ్యాంగం

### టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస రావు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..**



ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన గొప్ప పత్రం భారత రాజ్యాంగం అని టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస రావు అన్నారు. 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి, స్వీట్లు పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మనం 1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్రం పొందినప్పటికీ, మనకంటూ ఒక సొంత చట్టం, ఒక రాజ్యాంగం ఏర్పడింది మాత్రం 1950 జనవరి 26న అన్నారు. ఆ రోజునే మన దేశం పూర్తిస్థాయి గణతంత్ర రాజ్యంగా అవతరించిందని తెలిపారు. అందుకే ప్రతి ఏటా ఈ రోజును మనం ఎంతో గర్వంగా జరుపుకుంటాం అని వివరించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాత్రికేయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, ఆదిల్, జిల్లా ఉపాధ్యక్షులు హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శులు గుర్రం చంద్ర శేఖర్, చింత నరేష్, కార్యవర్గ సభ్యులు మనోజ్, నరేష్, శ్రీకాంత్, తాండ్ర శంకర్ గౌడ్, జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు వేణుగోపాల్, అంజయ్య, స్వామి, లక్ష్మారెడ్డి, ఆనంద్, పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

## కమలనిలయం లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బిజెపి నేత బోగ శ్రావణి

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..**

77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గం కార్యాలయం "కమలనిలయం" లో జాతీయ పతాకాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు . బోగ శ్రావణి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్,జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్ మరియు జిల్లా మండల పట్టణ పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ డిప్యూటీ తహసిల్దార్ అవార్డు అందుకున్న బీర్పూర్ డిటి శ్రీనివాస్

**బీర్ పూర్ ప్రభాత వార్త.**



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని తహసిల్దార్ ఆఫీస్ లో గత కొన్ని సంవత్సరాలుగా విధులను నిర్వహిస్తున్న శ్రీనివాస్ ఉత్తమ డిప్యూటీ తహసీల్దారుగా అవార్డును అందుకున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తమ తమ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులను గుర్తించి ప్రోత్సహించడానికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహక అవార్డులలో భాగంగా గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదగా ఉత్తమ డిప్యూటీ తాసిల్దారుగా అవార్డు ను శ్రీనివాస్ కు అందజేశారు. ఈ సందర్భంగా బీర్పూర్ మండల తహసిల్దార్ సుజాత మరియు రెవెన్యూ సిబ్బంది డి.టీ శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు. మండల ప్రజలకు అత్యుత్తమ సేవలను అందిస్తున్న అధికారిగా శ్రీనివాస్ కు మండలంలో మంచి గుర్తింపు ఉందని అవార్డు రావడం చాలా సంతోషించదగిన విషమని మండల ప్రజలు యువత శ్రీనివాస్ ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జాతీయ పతాకం ఎగిరే వేళ జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో దేశభక్తి నినాదాలు మార్మోగాయి. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం రోజున మండలంలో అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ స్వరూప, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సందీప్ పతాకావిష్కరణ చేశారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారిణి జ్యోతి, మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ శ్రీనివాస్, ఐకెపి సెర్ప్ కార్యాలయంలో ఏపీఎం మల్లేశం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వేణు, పశువైద్య శాఖ కార్యాలయంలో అధికారి రాకేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేసి వేడుకలు జరుపుకున్నారు. కొడిమ్యాల మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో కార్యదర్శి వంశీ పతాకావిష్కరణ చేయగా, మండలంలోని అన్ని గ్రామపంచాయతీలు, సహకార సంఘాలు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కుల సంఘాలలో, త్రివర్ణ శోభతో జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు దేశభక్తి గేయాలు ఆలపిస్తూ, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇచ్చిన ఉపన్యాసాలు ప్రేక్షకుల మన్ననలను పొందాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు, స్వీట్లు పంపిణీ చేశారు.

# జగిత్యాల వార్త



## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన మున్నూరు కాపు సంఘ సభ్యులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని కలిసిన జగిత్యాల పోచమ్మ వాడ మున్నూరు కాపు సంఘం సభ్యులు .జగిత్యాల పోచమ్మ వాడ ఆలయం వద్ద కమాన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## మృతుని కుటుంబ సభ్యులు పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణ విద్యానగర్ లో నెమరు గొమ్ముల వెంకటేశ్వర్ రావు రిటైర్డ్ కండక్టర్ తండ్రి గోపాల్ రావు రిటైర్డ్ టీచర్ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట మాజీ ఏఎంసి ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు రఘుచుక్క నవీన్ శరత్ రావు ములసపు మహేష్ గాదె కార్తీక్ జంగిలి శశి జిల్లా యూత్ ఉప అధ్యక్షులు సాయి తదితరులు ఉన్నారు.

## పొలాస పశువైద్య ఉప కేంద్రంలో జెండా ఆవిష్కరణ

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ పొలాస పశువైద్య ఉప కేంద్రంలో 2026 సంవత్సరం 26 జనవరి 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరించారు అనంతరం స్కూలు పిల్లలకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆఫీస్ సబార్డినేట్ అనిత పాఠశాల ఉపాధ్యాయులు స్కూల్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త**



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల పట్టణానం లోని పలు పాఠశాలలో, కళాశాలలో గణ తంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పలు స్కూల్లో విద్యార్థులు సాంస్కృక కార్యక్రమాలు నిర్వహించారు..

# కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**
భారతదేశ రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శనీయమైనదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారుసోమవారం కరీంనగర్ లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసినటువంటి గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ నాయకుల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్విరామ కృషితో, మేధస్సు తో రూపొందించబడినటువంటి భారత రాజ్యాంగం ఇతర దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నదని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. నేడు భారతదేశ రాజ్యాంగం ద్వారానే అభివృద్ధి వైపు పయనిస్తున్నాయని గుర్తు చేశారు.ప్రజాస్వామ్య ఆశయాలను ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందని తెలుపుతూ కులమత బేధాలు లేకుండా సమాన అవకాశాలు కల్పించినటువంటి గొప్పనైనదని తెలుపుతూ, పౌరుల హక్కులకు రక్షణ కల్పించేది రాజ్యాంగమేనని, శాసన, కార్యనిర్వాహక న్యాయవ్య వస్థలను సక్రమంగా నడిపించేదన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి లోబడి విధులు నిర్వర్తించాలని, దేశ ప్రగతికి చేయూతనివ్వాలని సూచించారు. వేడుకల సందర్భంగా నిర్వహించినటువంటి పలు ప్రతిభ పాటవ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికై సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారని ఆ పథకాలను ప్రజలకు తెలియపరచడమే కాకుండా విజయవంతంగా అమలుకవడానికి సహకారం అందించాలన్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు...




## శాతవాహనలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:**
కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం పరిపాలన భవన కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య ఉమేష్ కుమార్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. విద్యార్థులను, ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాజ్యాంగానికి ఉన్న ఆవశ్యకతను గుర్తించి అందులో ఉన్న ఘనతంత్ర, సర్వసత్తాక,సామ్యవాద, ప్రజాస్వామిక, లౌకిక భావనలను అర్థం చేసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. విశ్వవిద్యాలయాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లడానికి కావలసిన తోడ్పాటును అందించాల్సిందిగా కోరుతూ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చే విద్యా సంవత్సరానికి శాతవాహన విశ్వవిద్యాలయానికి వ్యాయామ విద్య అర్హత పరీక్ష నిర్వహించడానికి రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నుండి అనుమతి లభించిందన్నారు. క్రీడా మైదానాన్ని ఆధునికరించుకోవడానికి మార్గము సులువైందని తెలిపారు. వ్యాయామ విద్య అర్హత పరీక్ష కొరకు క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి పరచడానికి, దాదాపు 1500 మంది వీక్షి ంచడానికి క్రీడా గ్యాలరీని నిర్మించడానికి అనుమతులు వచ్చాయని పేర్కొన్నారు. ఈ సంవత్సరం మే నెలాఖరులోగా నిర్మాణాలు పూర్తి చేసుకొని జూన్లో అర్హత పరీక్షలు నిర్వహిస్తామని, విశ్వవిద్యాలయాన్ని



అభివృద్ధి పరచడానికి అన్ని రకాలుగా ప్రయత్నాలు చేయడానికి తనతో పాటు విశ్వవిద్యాలయ సిబ్బంది కష్టపడుతున్నారని తెలిపారు. చదువులో,ఆటలలో, మౌలిక వసతుల కల్పనలో, సాంకేతిక పరిజ్ఞానంలో విశ్వవిద్యాలయం ముందుండాలని, శాతవాహన విశ్వవిద్యాలయం తెలంగాణలోనే మేలైన విశ్వవిద్యా లయంగా నిలపడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అధ్యాపకులు వారి శక్తి మేరకు విద్యార్థులకు జ్ఞానాన్ని అందించాలని, మేలైన పరిశోధనలు చేయాలని విద్యార్థులు కూడా విశ్వవిద్యా లయానికి, తమ తల్లిదండ్రులకు పేరు తెచ్చేలా కష్టపడాలని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఓఎస్డి డా.హరికాంత్, పరీక్షల నియంత్రణ అధికారి డా.సురేష్ కుమార్, కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ డా.జాఫర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా.రమాకాంత్, స్పోర్ట్స్ సెక్రెటరీ డా.మునావర్, అకాడమిక్ డైరెక్టర్ డా.సరసిజ, డా.జెయంతి, డా.హుమెరా, సహాయ రిజిస్ట్రార్లు కిషోర్, ప్రసాద్,వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎనిమిదవ డివిజన్ అల్లునూర్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**



కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ని ఎనిమిదవ డివిజన్ అల్లునూర్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వార్త యూనిట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా స్టాపర్ అజయ్ కుమార్. అనంతరం స్వీట్లు పంపిణి చేశారు. కార్యక్రమం లో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కోర్టులో గణతంత్ర వేడుకలు

**కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త:**
గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా జిల్లా కోర్టు భవన



సముదాయంలో జిల్లా జడ్జి ఎస్ శివకుమార్ సోమవారం జాతీయ పతాకావిష్కరణ చేశారు.అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోర్టు భవన సముదాయంలో సేవలు అందిస్తున్న పోలీసు, పారిశుద్ధ ఉద్యోగులకు జిల్లా జడ్జి చేతుల మీదుగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,గవర్నమెంట్ ప్లీడర్లు,న్యాయవాదులు, కోర్టు సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జెండాకు వందనం ఘనంగా గణతంత్ర దినోత్సవం

### జిల్లా వ్యాప్తంగా సంబురాలు

**కరీంనగర్, ప్రభాతవార్త:**



జిల్లా వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి సామాన్య ప్రజలు వరకు రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును ఘనంగా నిర్వహించారు.రాజ్యాంగం కల్పించిన హక్కులు అందరికీ అందాలని ఆకాక్షి ంచారు...

## 108 పైలెట్ శ్రీనివాస్ రెడ్డికి ఉత్తమ అవార్డు..

**మానకొండూర్, ప్రభాతవార్త:**
మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ 108 వాహనం పైలెట్ ( డ్రైవర్) రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగ రీత్యా ఉత్తమ సేవలు అందించి నందుగాను ఉత్తమ ఉద్యోగిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పైలట్ శ్రీనివాసరెడ్డిని జిల్లా అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ రాజగోపాల్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సన , 108 జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ , పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందజేత..

**మానకొండూరు, ప్రభాతవార్త:**
మండలంలోని వెల్ది ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు 75 గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా గ్రామానికి చెందిన యువకుడు పినమల్ల అనిల్ 30 స్కూల్ బ్యాగ్స్ ను విద్యార్థులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు, ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్ పాల్గొని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన పినమల్ల అనిల్ అనే యువకుడు ప్రభుత్వ పాఠశాలలోని ఆరవ తరగతి, ఏడవ తరగతి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందజేయడం అభినందనీయమన్నారు. గ్రామంలోని యువత ప్రతి ఒక్కరు తమవంతుగా గ్రామానికి సేవలందించాలని కోరారు. అనంతరం పి నుమల్ల అనిల్ ను గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రా పెల్లి శ్రీనివాస్ సన్మానం చేపట్టారు. ముందుగా ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజశేఖర్, రేవన్, సరిత, జ్యోత్స్న, రాజు, ప్రభాకర్, స్వరూప, సతీష్, కృష్ణవేణి, గ్రామ యువకులు బాపురావు , ఎనగంటి శ్రీకాంత్, అనిల్, ప్రవీణ్, విక్రమ్, సాయి, ఎల్లయ్య, అఖిల్, కొమురయ్య, శ్రీకాంత్, రాకేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు , పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే....

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలోని



మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కవ్వం పల్లి సత్యనారాయణ జాతీయ జెండా ను ఎగురవేసి వందన సర్పణ చేశారు.అనంతరం స్వీట్లు పంపిణి చేశారు. కార్యక్రమం ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గీత పారిశ్రామిక యువజన సంఘం నూతన కమిటి ఎన్నిక

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలోని గీత పారిశ్రామిక యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నియామకంలో అధ్యక్షులుగా జక్కు దిలీప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు.



ఉపాధ్యక్షులుగా బయగాని సుధీర్, తాళ్లపల్లి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా కొండపాక మనీష్, సహాయ కార్యదర్శిలుగా పొన్నం రాజు, బండి అఖిల్,

కోశాధికారిగా పిల్లల రాజు, కార్యవర్గ సభ్యులు రంగు రమేష్, బయగాని సుమంత్, పిల్లలు శివ, జక్కు సందీప్, నేరెళ్ల నిరంజన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జక్కు దిలీప్ మాట్లాడుతూ తనను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గాను సభ్యులకు కృతజ్ఞతలు తెలిపాడు. సభ్యులు తనపై ఉంచిన నమ్మకానికి దిలీప్ కృతజ్ఞతతో, సంఘం అభివృద్ధికి సేవ చేయడానికి అవిశ్రాంతంగా పని చేస్తానని వాగ్దానం చేశారు. అందరికి ఉజ్వల భవిష్యత్తును నిర్మించడానికి అందరి సహకారంతో పని చేస్తానని అన్నాడు. ఈ కార్యక్రమంలో సభ్యులు జక్కు రజినీకాంత్, బయగాని రంజిత్, జక్కు సతీష్, పిల్లల మురళి, తాళ్ళపల్లి రాజు, జక్కు రాజు, కొండపాక వెంకటనారాయణ, జక్కు రాజ్ కుమార్, పున్నం, మండ సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. మండల వ్యాప్తంగా వేలాది జెండాలు రెపరెపలాడాయి. మండల తహశీల్దార్ సురేశ్, ఎంపీపీడీఓ బాబు, సిఐ నవీన్, ఎంఈవో శ్రీధర్ తమ తమ కార్యాలయాల్లో జెండాను ఎగురవేసి అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. తహశీల్దార్ సురేష్ 77వ గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరిస్తూ ప్రసంగించారు. అన్ని



గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నూతన సర్పంచ్ లు కమలాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు పబ్బు సతీష్, గూడూరు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు బండి వనజ కళాధర్ జెండాను ఎగరవేసి, అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, యాజమాన్యం జెండాను ఎగురవేశారు. కమలాపూర్ మండల మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ జెండావిష్కరణ చేసి జాతీయ గీతాలపన చేశారు. అదే విధంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, ఆర్ఐ లు, సిబ్బంది, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధికారులు కార్యదర్శులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పబ్బు సతీష్ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య



కార్మికుల కృషిని ప్రశంసించారు. గ్రామ పరిశుభ్రత, స్వచ్ఛతకు వారు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్ సతీష్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు ఇద్దరిని ఉత్తమ కార్మికులుగా గుర్తించి వారిని శాలువాలతో సర్పంచ్ సతీష్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ లు సత్కరించారు. అదే విధంగా కార్మికులందరికి నిత్యవసరం అయ్యే టవల్స్, సోప్ లు, ఆయిల్ వివిధ రకాల వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా వారు కార్మికుల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలక వర్గం తదితరులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల కృషిని ప్రశంసిస్తూ వారికి అందజేసిన వస్తువులను అందుకున్న కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలములోని 26 గ్రామాల్లో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ



సందర్భంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దాసరి రాజమల్లు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఎం. శ్రీధర్, ప్రభుత్వ కాలేజీ లో ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ఆవుల తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, బస్ స్టాండ్ ప్రాంతములో బిజెపి జెండాను బత్తిని నరేష్, గ్రామ పంచాయతీలలో సర్పంచులు, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, కుల సంఘాల ఆధ్వర్యంలో ఆయా కుల సంఘాల అధ్యక్షులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ నిజాముద్దీన్, అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్‌కు ఘన సన్మానం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాష్ట్రస్థాయిలో రెండవ అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన పబ్బు సతీష్‌ను పాత్రికేయ మిత్రులు ఘనంగా సన్మానించారు. 22 సంవత్సరాల పాటు పాత్రికేయులుగా సేవలందించిన సతీష్ ప్రజాసేవలోకి అడుగుపెట్టి ఈ ఘన విజయం సాధించడంతో మీడియా మిత్రులు శాలువాతో సత్కరించి స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ తనపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని, అలాగే గ్రామ అభివృద్ధిలో మీ వంతు సలహా సూచనలు ఇవ్వాలని కోరారు. గ్రామ ప్రజలకు, పాత్రికేయ మిత్రులకు, కార్యకర్తలకు తన విజయానికి సహకరించిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ఉప సర్పంచ్ శ్రీనివాస్, మరో పాత్రికేయ మిత్రుడు, వార్డు సభ్యుడు పిల్లల రాజును కూడా శాలువాలతో సత్కరించి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గాజుల సతీష్, మిట్టపల్లి ప్రభాకర్, పాత్రికేయ మిత్రులు పులికంటి రాజేందర్, దేవేందర్, శ్రీనివాస్, మునీందర్, కుమార్, రాజేందర్, రఘు, రాజ్ కుమార్, ప్రభాకర్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

# సమ్మక్క జాతర ఏర్పాట్లను పరిశీలించిన యుప్ టివి అధినేత

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రములో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సమ్మక్క జాతర ఈ నెల 28 నుండి ప్రారంభమయ్యే జాతర 50 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా అట్టహాసంగా ఏర్పాటు చేయాలని జాతర కమిటీ చైర్మన్ లు పాడి రామకృష్ణ, పాడి ఉదయ్ నందన్ రెడ్డి లు నిర్ణయం మేరకు రేపటి నుండి జాతర ప్రారంభం కానున్నందున యుప్ టివి అధినేత, జాతర కమిటి చైర్మన్ పాడి ఉదయ్ నందన్ రెడ్డి సోమవారం జాతరలో ఏర్పాట్లను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ దాసారపు ప్రభాకర్, గ్రామములోని వివిధ కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు పారితోషికం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం మామిడాల పల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రతి సంవత్సరం పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన వారికి నగదు పారితోషికం అందిస్తానని అదే గ్రామానికి చెందిన చింతల నిర్మల శ్యామ్ సుందర్ రెడ్డి కుమారుడు, కోడలు ప్రవాస భారతీయులైన విష్ణు ప్రియ కిరణ్ రెడ్డిలు అందిస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా 2025 లో ప్రథమ స్థానంలో నిలిచిన జోగు శ్రీనిత్యకు 15 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన దరిపెల్లి శ్రీకాంత్ కు 7500 రూపాయలను కిరణ్ రెడ్డిల తల్లిదండ్రులు మండల విద్యాధికారి ఎస్. శోభా రాణి, గ్రామ సర్పంచ్ శ్రీ రామోజు చంద్రమౌళి, ఉప సర్పంచ్ గుడిపాటి రాజిరెడ్డిల సమక్షంలో నగదు పారితోషికాన్ని అందజేశారు.





## రామగుండం నగర పాలక సంస్థలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ జె. అరుణ నగర ప్రజలకు, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించడంలో నగర పాలక సంస్థ సిబ్బంది



అంకితభావంతో పనిచేస్తున్నారని ఆమె ప్రశంసించారు. పారిశుద్ధం, త్రాగునీరు, వీధిదీపాలు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పనలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్ల నగరంలో సేవల నాణ్యత పెరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి. రామన్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మెరుగైన సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది దేశాభివృద్ధికి తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# పెద్దపల్లి వార్త

## తారుపల్లి ఉపాధ్యాయునికి అవార్డు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త**

మండలంలోని తారపల్లి పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కూరపాటి సత్య ప్రకాష్ రావు గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారం అవార్డు అందుకున్నారు. సామాజిక రంగంలో చేసిన సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవ రోజు అనుమకొండ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు ఈ సందర్భంగా సత్య ప్రకాశము ఎంఈఓ మహేష్ కాల్వ శ్రీరాంపూర్ జర్నలిస్టులు శాలువాతో సత్కరించి అభినందించారు

# పెద్దపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్దపల్లిలోని పలు ప్రాంతాల్లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్



కార్యాలయంలో, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద, పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం, రిక్రియేషన్ క్లబ్, జెండా చౌరస్తా, తిలక్ నగర్, పెద్ద మసీదు వద్ద, రాంపల్లి డబల్ బెడ్ రూమ్ సముదాయంలో స్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆర్డీవో గంగయ్య , గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ , మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మాత శిశు సూపరింటెంట్ డాక్టర్ కె.శ్రీధర్, తహసీల్దార్లు రాజయ్య, పోలీస్ అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, ఈర్ల స్వరూప, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజ్జన్న చిత్రపటానికి పాలాభిషేకం



**సుల్తానాబాద్, ప్రభాతవార్త**

పద్మశాలీలకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అండగా ఉన్నారని పెద్దపల్లి పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు యాదగిరి అన్నారు. పట్టణంలోని గాంధీ నగర్ లో గల శ్రీనివాస చేనేత సహకార సంఘం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 10 లక్షలు నిధులు మంజూరు చేసిన సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న చిత్రపటానికి గాంధీనగర్ పద్మశాలీలు కుల బాంధవులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా పాలకులు పద్మశాలి కులస్తుల ఓట్లు వేయించుకోవడమే తప్ప కులస్తులకు సంక్షేమానికి చేసిందేమీ లేదని అన్నారు. పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న ను అడగగానే సంఘం కాంపౌండ్ వాల్ కు నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. చేనేత సంఘం పాత బకాయిలు పూర్తిగా మాఫీ చేయించి, సంఘాన్ని తెరిపించి గాంధీ నగర్ లోని పద్మశాలు, కార్మికులందరికీ ఉపాధి అవకాశాలు కల్పించడం హర్షించదగ్గ విషయం అన్నారు. పద్మశాలి కులస్తులు పెద్దపెల్లి ఎమ్మెల్యే విజ్జన్నకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు దాసరి శంకరయ్య, చిలగాని లక్ష్మణ్, సామల రాజేంద్రప్రసాద్, గాదాసు రవి, ఆడెపు శ్రీనివాస్, దూడం శంకరయ్య, గోలి శ్రీనివాస్, కామని మొండయ్య, బొద్దుల చక్రపాణి, తుమ్మ రాజేశం, ఎనగంటి రమేష్, బుల్లి చంద్రమోళి, కామని అజయ్, కామని విజయ్, కోమాకుల రమేష్ , కురుమ ధీరజ్, దాసరి శాంతమ్మ, బండి శారద, భారతి, పద్మ, గాంధీనగర్ పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యలను తొలగించేందుకే సిగ్నల్ ఏర్పాటు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

రానున్న రోజుల్లో మరిన్ని సిగ్నల్ లను పెంచేందుకు కృషిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పెద్దపల్లిలో ట్రాఫిక్ లైట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కూనారం రోడ్డు చౌరస్తా వద్ద రూ.5లక్షలతోపాటు ఏర్పాటు చేసిన సిగ్నల్ వ్యవస్థను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు సోమవారం పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి, ట్రాఫిక్ ఎసిపి సిహెచ్.శ్రీనివాస్, సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సిఐ బి.అనిల్ కుమార్, ఎస్సై జె.లక్ష్మణ్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం వాహనాలు పెరుగుతున్నాయని, తద్వారా ట్రాఫిక్



అధికంగా పెరుగుతుందని, ట్రాఫిక్ వ్యవస్థతో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేలా ప్రమాదాలను నివారించేందుకు సిగ్నల్ లైట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నిత్యం అభివృద్ధి చెందుతున్న పెద్దపల్లిలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా నుండి గట్టేపల్లి రోడ్డు వరకు నూతనంగా నిర్మాణం చేపడుతున్న రోడ్డులో త్వరలోనే అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సిగ్నల్ వ్యవస్థను ప్రారంభిస్తామని అన్నారు. ఎంపీడీవో కార్యాలయం సమీపన 50 లక్షలతో నిర్మాణం చేపడుతున్న ఐలాండ్ వద్ద సైతం ట్రాఫిక్ సిగ్నల్‌ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. రహదారులు విశాలంగా విస్తరించి రాకపోకలు అనేకంగా సాగుతున్నాయని తద్వారా విపరీతమైన రద్దీ పెరుగుతోందని దానికి అనుగుణంగా ట్రాఫిక్ వ్యవస్థ ఏర్పాటు చేస్తే ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెద్దపల్లి అభి వద్ధిలో భాగంగా యుఐడిఎఫ్ ద్వారా కూనారం రోడ్డు (రాంపల్లి)లో గల డబుల్ బెడ్ రూంల వద్ద 1.3కోట్లతో అభి వద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మేనేజర్ లింగయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:**

పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం భవన నిర్మాణ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు దేవనపల్లి చక్రపాణి జాతీయ జెండా ఆవిష్కరించారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని పద్మశాలి కుల బాంధవులందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ పద్మశాలి



సేవా సంఘం ప్రధాన కార్యదర్శి సాంబారీ రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండేటి రాజేష్, వ్యవస్థాపక అధ్యక్షుడు బండారి రాయమల్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్మా శ్రీనివాస్, 5 మెన్ కమిటీ సభ్యులు నెల్లి కనకయ్య, నాయకులు కందికట్ల సమ్మయ్య, దుబ్బ కుమారస్వామి, సింగం ప్రకాష్, మంత్ బిక్షపతి, ఆడపు శ్రీనివాస్, సంపత్, మహేందర్, మహిళా సంఘం నాయకురాలు తాటిపాముల రాజ్యలక్ష్మి, కట్కూరి రాజయ్య తదితరులున్నారు

## బిజెపి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రామగిరి, ప్రభాతవార్త:**

రామగిరి మండలంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రామగిరి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ జాతీయ జెండాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర, దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తొట్ల రాజు, ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్, కార్యదర్శి కొత్త కమలాకర్, పట్టణ అధ్యక్షుడు చిదురాల శివ, ఓబీసీ అధ్యక్షుడు మైదం సందీప్, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ ముక్కెర మణికంత, యువ నాయకులు కలికోట రమణాచారి, కొండపలకల సాయిరాం, రసమల్ల ఆదిత్య, చందు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల వైద్యాధికారికి బెస్ట్ మెడికల్ ఆఫీసర్ అవార్డు

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మోనిక ఉత్తమ మెడికల్ ఆఫీసర్ గా సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రశంస పత్రాన్ని అందజేశారు, జగిత్యాల జిల్లాలోని మల్యాల పీ హెచ్ సీ లో ఆరోగ్య సూచకల అమలులో వైద్యాధికారి మోనిక ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజారోగ్య కార్యక్రమాలతో పాటు గ్రామస్థాయిలో ఉత్తమ సేవలను అమలుపరచుటలో ప్రతిభ కనబరిచినందుకు గాను ఉత్తమ సేవ ప్రశంస పత్రాన్ని అందజేశారు, కాగా బెస్ట్ మెడికల్ ఆఫీసర్ గా ప్రశంస పత్రం పొందిన మోనికను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సుజాత అభినందించారు, .. సీనియర్ అసిస్టెంట్ సాదిక్ కు ప్రశంస పత్రం అందజేత....ఇదిలా ఉండగా, జగిత్యాల డిఎంహెచ్వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ మహమ్మద్ సాదిక్ ఉత్తమ సేవలు అందించినందుకు గాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా, బెస్ట్ సీనియర్ అసిస్టెంట్ ప్రశంస పత్రాన్ని జిల్లా కలెక్టర్ అందజేశారు, సాదిక్ అవార్డు పొందడం పట్ల జిల్లాలోని పలువురు మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది అభినందించారు,

## మల్యాల పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ కు ఉత్తమ అవార్డు

మల్యాల/ ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవం సందర్భంగా, జగిత్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖలలో ఉత్తమ సేవలు అందిస్తున్న పలువురు అధికారులకు బెస్ట్ అవార్డులు ప్రకటించగా, మల్యాల పంచాయతీ ఈ వో గా విధులు నిర్వహిస్తున్న సంగెం శ్రీకాంత్ కు ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డు కు ఎంపికయ్యారు, ఈ మేరకు జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ , జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా శ్రీకాంత్ ఉత్తమ పంచాయతీ కార్యదర్శి ప్రశంస పత్రాన్ని పొందారు, కాగా శ్రీకాంత్ అవార్డు పొందడం పట్ల మల్యాల మేజర్ పంచాయతీ పాలకవర్గం తో పాటు పంచాయతీ సిబ్బంది అభినందనలు తెలిపారు,

## కొండగట్టు అంజన్న ఆలయానికి కొనసాగుతున్న రష్

మల్యాల /ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి సోమవారం కూడా భక్తుల రద్దీ కొనసాగుతూనే ఉంది, సమ్మక్క జాతర వెళ్లే భక్తులంతా కొండగట్టు అంజన్న దర్శనానికి తరలివస్తారు, దీంతో సోమవారం తెల్లవారుజామునుండే భారీ సంఖ్యలో కొండపైకి భక్తులు వాహనాలలో చేరుకోవడంతో కొండగట్టు ఆలయ పరిసరాలన్నీ వాహనాలు భక్తులతో నిండిపోయాయి, అంతేకాకుండా వేములవాడ రాజన్న ఆలయానికి వెళ్లిన భక్తులు కూడా కొండగట్టుకు తల్లి రావడంతో కొండపైన రద్దీ కంటిన్యూ అవుతూనే ఉంది,కాగా, ఆలయానికి వచ్చిన భక్తులు దర్శనానికి బారులు తీరి జైశ్రీరామ్,,, జై హనుమాన్ నినాదాలతో శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు,ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, అవుట్ పోస్టు ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు ఎప్పటికప్పుడు ఏర్పాట్లు జరిపారు,

## మల్యాల లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మల్యాల /ప్రభాతవార్త



77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మల్యాల మండలంలో ఘనంగా జరిగాయి, పాఠశాల విద్యార్థులు వివిధ వేషాధారణలో జాతీయ జెండాలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు, మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి రఘువరన్, మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, మార్కండేయ గుడి బస్ షెల్టర్ వద్ద దొంతర వే ని శేఖర్ లు జాతీయ జెండాలను ఎగురవేశారు, మల్యాల మండల అంబేద్కర్ అధ్యక్షులు పూడూరి గంగ స్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు, అంబేద్కర్ రచించిన రాజ్యాంగ హక్కుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు, సోనియాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు, ఆయా కార్యక్రమాలలో కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి, ముత్యంపేట సర్పంచ్ దారం ఆదిరెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ రామలింగారెడ్డి, మాజీ జెడ్పిటిసి శోభ రాణి, ముత్యంపేట మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ,ఉప సర్పంచ్ కటకం వినయ్ , అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు నక్క సురేష్, ప్రధాన కార్యదర్శి ముద్దమల్ల స్వామి, కోశాధికారి వెంకటస్వామి, మల్యాల 11 వార్డు సభ్యులు శనిగరం తిరుపతి, నాయకులు మేక లక్ష్మణ్, హరినాథ్, మారుపాక విశ్వనాథం ,మల్యాల రమేష్, గుడిసె రవి, తాటిపల్లి మాజీ ఎంపిటిసి బెజ్జంకి చిన్న దుర్గయ్య, పాల్గొన్నారు,

## అబ్బాయిలకు ధీటుగా అమ్మాయిలను చదివించండి

### మాజీ జడ్పీటీసీ వీర్ల కవిత- వెంకటేశ్వర్ రావు

రామడుగు ప్రభాతవార్త,



అబ్బాయిలకు ధీటుగా అమ్మాయిలను చదివిస్తే ఉన్నతంగా రాణిస్తారని మాజీ జడ్పీటీసీ వీర్ల కవిత-వెంకటేశ్వర్ రావు అన్నారు. రామడుగు మండలం వెలిచాల సరస్వతి హైస్కూల్లో 77వ రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు అబ్బాయి, అమ్మాయిని ఒకేలా చూడాలని, అమ్మాయిలపై వివక్ష చూపవద్దన్నారు. అమ్మాయిలను అన్నిరంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, సర్పంచ్ వీర్ల నర్సింగరావు, మాజీ సర్పంచులు వీర్ల రవీందర్ రావు, కాడె శంకర్, మాజీ ఎంపీటీసీ బండపెల్లి యాదగిరి, ఉపసర్పంచ్ ఎల్లమ్మల వసంత, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా సభ్యుడు వీర్ల సంజీవ్ రావు, జడ్పీ కో ఆప్షన్ మాజీ మెంబర్ శుక్రొద్దీన్, పూదరి తిరుపతి, చామనపల్లి రమేశ్, కల్లెపల్లి పరశురాం, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుడు పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందించిన ఏ ఎస్ ఐ శ్రీనివాస్

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయం కు సోమవారం వచ్చిన దుగ్గొండి మండలానికి చెందిన భక్తుడు బోయిని మహేందర్ దర్శనం అనంతరం అవుట్ పోస్ట్ వద్ద కూర్చొని లడ్డు ప్రసాదం తిని అక్కడే తన సెల్ ఫోన్ మర్చిపోయాడు, అయితే అట్టి సెల్ ఫోన్ అక్కడే మరో భక్తుడికి దొరికింది, ఆ భక్తుడు సెల్ ఫోన్ అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ కు అందజేశారు, ఈ సమాచారాన్ని మైక్ ద్వారా అనౌన్స్ చేయగా, పోగొట్టుకున్న భక్తుడు మహేందర్ కు సంబంధించిన వివరాలు సేకరించి అప్పగించినట్లు ఏ ఎస్ ఐ చిలుక శ్రీనివాస్ తెలిపారు,

# చొప్పదండి వార్త



## ఉత్తమ ఉద్యోగిగా జి శ్రీదేవి కి అవార్డు

చొప్పదండి ప్రభాతవార్త, చొప్పదండి



పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళ పర్యవేక్షకురాలుగా విధులను నిర్వర్తిస్తున్న జి శ్రీదేవి ఉత్తమ ఉద్యోగిగా అవార్డును ప్రశంస పత్రాన్ని అందుకున్నారు ఈ మేరకు రిపబ్లిక్ డే సందర్భంగా కరీంనగర్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ అవార్డును ప్రశంస పత్రాన్ని అందజేశారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అత్యున్నతమైన సేవలను అందించినందుకు గుర్తించి ఈ అవార్డును వైద్యశాఖ ప్రకటించారు ఈ సందర్భంగా అవార్డు గ్రహీత జి శ్రీదేవి మాట్లాడుతూ ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందని ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తానని తెలిపారు ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆమెను ప్రత్యేకంగా అభినందించారు

## భారత రాజ్యాంగానికి ప్రపంచంలోనే ప్రశంసలు

### సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి



చొప్పదండి ప్రభాతవార్త,

భారత రాజ్యాంగానికి ప్రపంచంలోనే ప్రశంసల జల్లులు కురుస్తున్నాయని మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ఎంతో గుర్తింపు ఉందని ఆ రాజ్యాంగం ద్వారానే మనము నేడు ఈ స్వేచ్ఛపూరిత వాతావరణాన్ని పొందుతున్నామని అన్నారు ఆనాడు ఎందరో త్యాగధనులు చేసిన త్యాగం వల్ల స్వాతంత్రం సిద్ధించిందని అనంతరం భారత రాజ్యాంగానికి శ్రీకారం



చుట్టారని భారత రాజ్యాంగం ఆమోదించిన సందర్భంగా జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించు కుంటామని విద్యార్థులకు వివరించారు విద్యార్థులు ఈ ఫలాలను అనుభవిస్తున్నారని ప్రణాళికబద్ధంగా చదువుకొని విద్యారంగంలో రాణించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గుర్తింపును తీసుకురావాలని కోరారు తమ విద్యాసంస్థలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎందరో ఉన్నత శిఖరాలలో ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పుర ప్రముఖులు పాల్గొన్నారు

## వేములవాడ కోర్టులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**

వేములవాడ కోర్టులో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ జెండా ఆవిష్కరణ చేసి వందనం చేశారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో న్యాయవ్యవస్థ పాత్రపై ప్రసంగించారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది దేశభక్తి నినాదాలతో వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన న్యాయవాదులు కోర్టు సిబ్బందికి బహుమతులను సీనియర్ సివిల్ జడ్జి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, క్రీడల కార్యదర్శి గుజ్జే మనోహర్, అడిషనల్ పిపి అవధూత రజనీకాంత్, ఏజీపీలు బొడ్డు ప్రశాంత్ కుమార్, పుప్పాల భాను కృష్ణ, సీనియర్, జూనియర్ న్యాయవాదులతో పాటు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**ప్రభాతవార్త కొనరావుపేట**

విద్యార్థులు విద్యలో ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి అన్నారు సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలా విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యం వహించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యలో నైపుణ్యం వహించి గురువులకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలుతీసుకురావాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశీరాం ఉప సర్పంచ్ జింక రేవతి వార్డు సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు

## లింగంపల్లిలో దాడి ఘటనపై ఫిర్యాదు...

**పోలీసుల విచారణ ప్రభాతవార్త,**



వేములవాడ రూరల్ లింగంపల్లి గ్రామంలో రోడ్డును ఆక్రమించి, ఇతరుల స్థలం అనుకొని జరుగుతున్న నిర్మాణంకు సంబంధించి చోటుచేసుకున్న వివాదంలో మహిళతోపాటు మరో ఇద్దరు వ్యక్తులపై దాడి చేసిన ఘటనపై వేములవాడ రూరల్ పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై వెంకట్రాజం విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే లింగంపల్లి గ్రామంలో చంద్రగిరి శ్రీనివాస్ ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా ఇతర స్థలంలో కి ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారని.. గొల్లపల్లి లక్ష్మణ్ గ్రామ సెక్రెటరీ కి ఫిర్యాదు చేశారు. పంచాయతీ కార్యదర్శి విచారణ ముగియకుండానే తిరిగి సోమవారం నిర్మాణ పనులు కొనసాగిస్తుండడంతో, బాధితులు అభ్యంతరం తెలిపారు. ఈ క్రమంలో పుల్లూరి మహేష్, చంద్రగిరి రవి లు గొల్లపల్లి లక్ష్మణ్, మొగులి సురేష్, గొల్లపెల్లి వజ్రవ్వ ల పై దుర్భాషలాడుతూ, పిడుగులు గుద్దుతూ దాడి చేశారు. ఇందుకు సంబంధించి ఫిర్యాదు అందిన వెంటనే ఎస్సై ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై చల్లా వెంకట్రాజ్యా పేర్కొన్నారు.

## ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్న చందుర్తి సీఐ



**చందుర్తి ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చందుర్తి సీఐ గాండ్ల వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు, జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన వేడుకల్లో ఈ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు, అలాగే చందుర్తి తహశీల్దార్ భూపతి, చందుర్తి హోతాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వెంకట కృష్ణారెడ్డి, కానిస్టేబుల్ ప్రమోద్, ఎన్ ఎ సి నుంచి గోలి ప్రకాశ్ ఉత్తమ ప్రశంస పత్రాలను అందుకున్నారు,

## చందుర్తి లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**చందుర్తి ప్రభాతవార్త**

చందుర్తి మండలం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి, స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగరవేశారు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధ, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ భూపతి, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ గాండ్ల వెంకటేశ్వర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ముందు మేనేజర్ గుడిసె విజయ్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి శ్రీ, బిజెపి జండా వద్ద పార్టీ మండల అధ్యక్షులు విజేందర్, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి దుర్గరాజు జాతీయ జెండాను ఎగురవేశారు, అలాగే పాఠశాలల్లో ప్రథమ ఉపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగరవేశారు, ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రుద్రంగి ప్రభాత వార్త:**

రుద్రంగిమండలంలో 77వ ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా వాడవాడజాతీయ పతాకం రెపరెలాడింది. మండల కేంద్రంతో పాటు మానాల, గిరిన గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజాప్రతినిధులు, అధికారులు సోమవారంఘనంగా నిర్వహించారు. తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ పుష్పలత, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ బలరాం, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ ఆకుగంగారాం, మార్కెట్ యార్డులో చెర్మన్ చెలుకల తిరుపతి, రుద్రంగి గ్రామ పంచాయితీ ఎదుట కార్యదర్శి రాందాస్, బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ గ్రామ శాఅధ్యక్షులు దయ్యాల కమలాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ వేశధారణల్లో చిన్నారులు. సిబ్బందిలకు స్వీట్లు పంపిణీ చేశారు

## సంస్కృతి సంప్రదాయాన్ని పాటిస్తూ ముందుకు సాగాలి

**చందుర్తి ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరూ దేశ సంస్కృతి, సంప్రదాయాన్ని పాటిస్తూ ముందుకు సాగాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు, 77 గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను సోమవారం ఎగరవేశారు, ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రిటీష్ వారి చేతులలో మగ్గిన భారతీయ దేశానికి స్వాతంత్రం వచ్చిన తరవాత దేశాన్ని గొప్పగా పాలించేందుకు గొప్ప రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, చందుర్తి సర్పంచ్ పులి సత్యం, నాయకులు ముకుంద రెడ్డి, నేతి కుంట జలపతి, ఇందూరి మధు, సంతపురి బాలు, పొంచే ట్టి శంకర్, చిలక భూమేష్ ,భీమరాజు కనకరాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేములవాడ రూరల్ పోలీస్ ల పని తీరు భేష్ ఉత్తమ సేవలను గుర్తుంచి... ప్రశంశ పత్రాలు అందచేసిన కలెక్టర్, ఎస్పీ

**వేములవాడ రూరల్, ప్రభాతవార్త**

వేములవాడ రూరల్ పోలీస్ ల ఉత్తమ పనితీరు కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ మహేష్ బి గితే, జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ ప్రశంషా పత్రాలు అందించారు. వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం, కానిస్టేబుల్ లు రాజశేఖర్, తిరుపతి, వెంకటేష్ ల ఉత్తమ పని తీరును గుర్తించిన అధికారులు, సోమవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అధికారులు ప్రశంషా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ శ్రీనివాస్, రూరల్ ఎస్సై చల్లా వెంకట్రాజకు స్టేషన్ సిబ్బంది తోపాటు పలువురు అభినందనలు తెలిపారు.





# వేములవాడ వార్త

## కోనరావుపేటలో ఘనంగా గణతంత్ర దినోత్సవం.

**ప్రభాతవార్త కోనరావుపేట**



కోనరావుపేట మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోనరావపేట తహశీల్ కార్యాల యంలో తహశీల్దార్ వరలక్ష్మి శ్రీ, మండల పరిషత్లో ఎంపీడీవో స్నిగ్ధరెడ్డీ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలో ఆఫీస్లో అధ్యక్షులు షేక్ ఫిరోజూ పాషా, మల్యాల దేవయ్య, గొట్టె రామచంద్రం, ఐలమ్మ, అంబేద్కర్ విగ్రహాల వద్ద రజకసంఘం అధ్యక్షుడు జింక కరుణాకర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు యాస శ్రీనివాస్. పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రశాంత్ రెడ్డీ, పీహెచ్సీలో డాక్టర్ వేణుమాధవ్, నిజామాబాద్ మార్కెట్లో చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య జెండాను ఎగురవేశారు. అన్ని గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు తొలిసారిగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు స్వతంత్ర సమరయోధుల వేషధారణలు అందరినీ ఆలరించాయి.

## ప్రభుత్వ పాఠశాలలో ప్యూరిఫైడ్ వాటర్ యంత్రం ఏర్పాటు

**చందుర్తి ప్రభాతవార్త**



చందుర్తి మండలం రాంరావుపల్లి ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ నరాగుల వాణి గంగస్వామి తన సొంత డబ్బులతో విద్యార్థులకు ప్యూరిఫైడ్ వాటర్ యంత్రాన్ని అందజేశారు, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సర్పంచి పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు, అలాగే గ్రామంలో విద్యార్థులకు క్రీడా పోటీలను, యువతకు క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించాలన్నారు, గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలన్నారు, ఈ ప్రభుత్వ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యతను వివరించారు, ఈ సందర్భంగా సర్పంచ్ వాణి గంగ స్వామిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం, ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్న చందుర్తి వైద్యాధికారిని

**చందుర్తి ప్రభాతవార్త**



చందుర్తి ప్రభుత్వ ఆస్పత్రిలో ఆయుర్వేదిక్ ( ఆయుష్) వైద్యాధికారిణిగా పనిచేస్తున్న ఆవుల కృష్ణవేణి రాజన్న సిరిసిల్ల ఇన్చార్జి జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ చేతుల మీదుగా జిల్లా కేంద్రంలో సోమవారం ఉత్తమ ప్రశంస పత్రం అందుకుంది, విధి నిర్వహణలో ప్రతిభ కనబరచడంతో ప్రశంస పత్రాన్ని అందుకుంది, కృష్ణవేణి ఆరు సంవత్సరాలుగా జిల్లాలో ఎల్లారెడ్డిపేట, సిరిసిల్ల అంబేద్కర్ నగర్, చందుర్తి ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందిస్తుంది, ఉత్తమ సేవలకు గాను ప్రశంస పత్రానికి ఎంపికైంది, ఈ సందర్భంగా వైద్యాధికారిణి కృష్ణవేణి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకోవడం సంతోషంగా ఉందన్నారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారిని రజితకు కృష్ణవేణి కృతజ్ఞతలు తెలిపారు, ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్న వైద్యాధికారి కృష్ణవేణిని వైద్య సిబ్బంది అభినందించారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

**మంథని ప్రభాతవార్త;**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మంథని పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెల్లవారు జామున ముందు నుండి వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పట్టణంలో ప్రభాతబేరీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మనోహర్, ఆర్డీవో కార్యాలయంలో సురేష్, ఎంపీడీవో కార్యాలయంలో శ్రీజా రెడ్డి, సిడిపిఓ కార్యాలయంలో పుష్పలత, ఆర్టీసీ డిపోలో డి ఎం శ్రావణ్ కుమార్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి వ్యక్తిగత సహాయం చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ గద్దె వద్ద ఆయిలి ప్రసాద్, టిఆర్ఎస్ జెండా వద్ద ఏ గోలపు శంకర్ గౌడ్, గాంధీ విగ్రహం వద్ద బట్టల సంఘం అధ్యక్షుడు ఒడ్నల శ్రీనివాస్, స్వర్ణకార సంఘం వద్ద అధ్యక్షుడు మోదుంపురం విజయకుమార్, ఆటో స్టాండ్ వద్ద ఏ ఎస్ఐ మల్లయ్య, ఓపెన్ జిమ్ వద్ద అధ్యక్షుడు మంథని వేణు జాతీయ జెండా ఎగురవేశారు . వీరితో పాటు పలు ప్రాంతాల్లో త్రివర్ణ జెండా రెపరెపలాడింది. ఈ



సందర్భంగా పలు పాఠశాలలో విద్యార్థులకు క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, విద్యుత్ సరసం డైరెక్టర్ శశిభూషణ్ కాచే, మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్ ఇనుముల సతీష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## విద్యార్థి దశ ఉండే దేశభక్తి అలవర్చుకోవాలి

**మంథని రూరల్ ప్రభాతవార్త;**



విద్యార్థి దశ నుండే దేశభక్తి అలవర్చుకోవాలని పోతారం సర్పంచ్ ఎడ్ల ఆదిత్య పేర్కొన్నారు. సోమవారం మంథని మండలం పోతారం గ్రామంలో సర్పంచ్ ఎడ్ల ఆదిత్య ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ ఆదిత్య జెండా ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ ఆదిత్య బహుమతులు ప్రధానం చేశారు. తన సొంత ఖర్చులతో విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశభక్తి ప్రతి ఒక్కరు చిన్ననాటి నుండి అలవర్చుకోవాలని, ప్రపంచ రాజ్యాంగాలలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారతదేశ రాజ్యాంగం అని ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దాసరి వెంకటస్వామి, పాలకవర్గ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలి

**మంథని రూరల్ ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరు దేశభక్తిని అలవర్చుకోవాలని, ప్రపంచ దేశాలలో భారత దేశ రాజ్యాంగం అత్యున్నతమైనదని కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మంథని పట్టణం కాకతీయ పాఠశాలలో ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో చిన్నారులు అలరించారు. వేడుకల్లో పాఠశాల చిన్నారులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో మెరిశారు. చిట్టి పొట్టి చిన్నారులు స్వాతంత్ర సమరయోధుల



వేషధారణలో నినాదాలు చేయడం అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా దేశం స్వతంత్రం సంపాదించుకున్నామని, స్వతంత్రం సంపాదించిన తర్వాత దేశానికి ప్రణాళిక బద్ధమైన రాజ్యాంగం ఉండాలని మహనీయులు అందరూ భారతదేశానికి చక్కటి రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సహకారంతో భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగంగా కీర్తి గడిచిందని కొనియాడారు. రాజ్యాంగం విశిష్టతను ప్రతి విద్యార్థి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. రాజ్యాంగంలోని ప్రతి అంశం అవగాహన చేసుకోవాలని, ప్రతి విద్యార్థి తప్పకుండా దేశ నియమ నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి. స్రవంతి, పావని, విద్యార్థుల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడారం జాతరకు ప్రారంభమైన ఆర్టీసీ బస్సులు
## జాతరకు వెళ్లి భక్తులకు ఏర్పాట్లు పూర్తి

**మంథని ప్రభాతవార్త;**



మేడారం సమ్మక్క జాతరకు వెళ్లి భక్తుల కోసం మంథని లో ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఎం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మంథని నుండి మేడారం వల్లే భక్తుల కోసం మంథని బస్టాండ్ లో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసి భక్తులను మేడారం జాతరకు ప్రత్యేకంగా కేటాయించిన బస్సుల్లో పంపించడం జరుగుతుందని అన్నారు. మంథని నుండి మేడారం కు 170 బస్సులను కేటాయించడం జరిగిందని వీటిని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. పెద్దలకు రూ.350, పిల్లలకు రూ.270 నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. జాతరకు వెళ్లే భక్తుల కోసం అదే విధంగా ఆర్టీసీ సిబ్బంది కోసం మూడు రోజులపాటు భోజన వసతి , మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతరకు వెళ్ళే భక్తులు బస్ టికెట్ నగదు రూపంలో తీసుకోవాలని ఆన్లైన్లో ఇబ్బందులు ఉంటాయని ఆయన తెలిపారు. తిరిగి వచ్చే భక్తుల కోసం మేడారంలో 10 వ నెంబర్ ప్లాట్ ఫామ్ వద్ద మంథని బస్సులు ఉంటాయని ఆయన తెలిపారు. ఆయన వెంట అసిస్టెంట్ డిఎం ఏంజెల్, ఉద్యోగులు కేకే రెడ్డి , గణేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## శార్వాణి విద్యానికేతన్‌లో గణతంత్ర వేడుకలు

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండలంలోని శార్వాణి విద్యానికేతన్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ముఖ్య అతిథి జక్కుల సాయి గౌడ్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## రోషిని హైస్కూల్లో పేరెంట్స్ కు బహుమతులు

**మంథని ప్రభాతవార్త;**



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బంతిని పట్టణంలోని రోషిని హైస్కూల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు యాజమాన్యం బహుమతులు అందించారు. ఆటల పోటీలలో ప్రతిభను చాటిన సూరయ్యపల్లి ఉప సర్పంచ్ అరెల్లి సుచిత వరుణ్ గౌడ్ కు స్కూల్ యాజమాన్యం పెట్టిన 5 గేమ్స్ లో గాను 2 గేమ్స్ మొదటి బహుమతి 1గేమ్ మూడవ బహుమతి అందుకున్నారు. అదేవిధంగా వాళ్లకు వారి కూతురు ఆరెల్లి ధన్విక రెండవ బహుమతి గెలుపొందడంతో వీరిని పాఠశాల యాజమాన్యం అభినందించారు.

## మంథని 7వ వార్డు లో గణతంత్ర వేడుకలు



**మంథని ప్రభాతవార్త;**

మున్సిపల్ పరిధిలోనీ 7వ వార్డు భగత్ నగర్ లో 77వ రిపబ్లిక్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పతాక ఆవిష్కరణ కార్యక్రమం లో వార్డులోని వివిధ వర్గాల నాయకులు, మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని, పతాక ఆవిష్కరణ చేసి, జెండా వందనం గావించి,స్వీట్ల పంపిణీతో పాటు చిన్న పిల్లలకు నోట్ పుస్తకాలు,పెన్నులు అందించిన మంథని మున్సిపల్ 7వ వార్డులో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణతో పాటు 7వ వార్డు ప్రజలు,మహిళలు, విశ్వ బ్రాహ్మణ, మున్నూరు కాపు, మైనార్టీ, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



సంక్రాంతి పర్వదిన పండగ సందర్భంగా ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజేతలకు సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ బహుమతు లు అందించారు. సోమవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు గణతంత్ర వేడుకలలో పాల్గొని సమైక్యత గురించి అవగాహన చేసుకున్నారనీ అన్నారు. అదేవిధంగా విజేతలకు ఉప సర్పంచ్ గువ్వల రాజమల్లు రెండో బహుమతి అందజేశారు. అనంతరం రెండవ వార్డ్ సభ్యులు పోగుల లక్ష్మయ్య విద్యార్థులకు పెన్నులు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రవీందర్ వార్డు సభ్యులు చిలివేరి కోమలత మల్లయ్య, గువ్వల రమేష్ ,దేవ రమాదేవి సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బిట్టుపల్లి లో గణతంత్ర దినోత్సవ:

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



మంథని మండలం బిట్టుపల్లి గ్రామం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ ఆధ్వర్యంలో జెండా ఎగరేసే గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పోగుల మహేందర్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. గద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సృజన్ జెండా ఎగరవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రూ. 27 లక్షల తో మంజూరు అయినా స్కూల్ బిల్డింగ్ కు ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గువ్వల రాజమల్లు, పంచాయతీ సెక్రెటరీ విజయ్, పాఠశాల హెచ్ఎం రవీందర్, వార్డు సభ్యులు గువ్వల రమేష్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రం అందుకున్న అధికారులు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

77గణతంత్ర దినోత్స్నవ సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలలో మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తూ అద్భుతమైన సేవలు, ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు సోమవారం కలెక్టర్ బి సత్యప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు,అవార్డులు అందుకున్నారు.వారిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్న నీలగిరి రవీందర్రావు, పశువైద్యాధికారి దుంపటి రవీందర్,పోలీస్ స్టేషన్ లో గొల్ల రవి కానిస్టేబుల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మాసిస్ట్ లత,లు ఉత్తమ ఉద్యోగులుగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.ఎన్ పి డి సి ఎల్ విద్యుత్ శాఖలో



గొల్లపల్లి సబ్ డివిజన్ పరిధిలో బతికేపల్లి లైన్ ఇన్స్పెక్టర్ పి రెడ్డి,నామాపూర్ లైన్మెన్ శేఖర్, ఏ ఎల్ ఎం లు కే మధు రాపల్లి, కే శ్రీనివాస్ రాగవపట్నం, పి మోహన్ వెనుగుమట్ల, ఏం రాజేందర్ మద్దులపల్లి, టి మునిరాజ్ పెగడపల్లి,సాయి అన్మాండ్ చిల్వాకోడుర్ లు ఎస్ ఇ సుదర్శనం చేతులమీదుగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సహోద్యోగులు వారిని అభినందించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, మండలంలోని ప్రభుత్వ పాఠశాల తో పాటు వివిధ కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను జాతీయ పతాకం ఆవిష్కరణ చేసి ఘనంగా జరుపుకున్నారు. తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ ఎండి మజీద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్రావు, పోలీస్ స్టేషన్లో ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి, సింగిల్ విండో కార్యాలయంలో సీఈవో సుధాకర్ రావు, పశు వైద్యశాలలో పశు వైద్యాధికారి రవీందర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి శ్రీకాంత్, టీఎస్ ఎన్పీడీసీఎల్ లో ఏ డి ఈ వరుణ్ కుమార్, మార్కెట్ ఆఫీసులో చైర్మన్ భీమ సంతోష్, రైతు వేదికలో ఏఓ కరుణ, మండల విద్యాధి కార్యాలయంలో విద్యాధికారి చేరుకు రాజన్న, కేజీబీవీలో పద్మ, ఎం జె పి గురుకుల పాఠశాల లో సుస్మిత, ఐ కే పి మహిళా సంఘ భవనంలో ఓడ్నాల ల శ్రీనివాస్, ,వికలాంగుల భవనంలో తాండ్ర రాజయ్య, అంగన్వాడి కేంద్రాలలో భోజనపు అనంతలక్షి ్మ, చెన్నాడి హరిప్రియ,



గ్రంథాలయంలో నేరెళ్ల లచ్చయ్య,మండ్నల లోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో కార్యదర్శులు రాజిరెడ్డి, రవిరాజ్,ప్రణవి, నరేష్, మండల కేంద్రంలో పాటు మండలంలోని కుల సంఘ భవనాలలో సంఘాల అధ్యక్షులు,వర్తక సంఘం లో వర్తక సంఘం సభ్యులు,జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో గొల్లపల్లి ఏ ఎం సి వైస్ ఛైర్మన్ పురపాటి రాజిరెడ్డి,సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఉపసర్పంచ్ గురిజెల బుచ్చిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**ధర్మపురి, ప్రభాతవార్త.**



ధర్మపురి పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మపురి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్, పోలీస్ స్టేషన్ లో సీఐ రాం నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, వివిధ ప్రభుత్వ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో సైతం జాతీయ జెండాను ఎగరవేయగా, పట్టణంలోని పలు వీధుల్లో విద్యార్థులచే ర్యాలీలు నిర్వహించారు. అలాగే స్థానిక నంది కూడలి వద్ద విద్యార్థుల నృత్యాలు స్థానికులను ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు,వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఉమ్మడి మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వెల్గటూర్ ప్రభాతవార్త**

: వెల్గటూర్ ఎండపల్లి మండలాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండా ఆవిష్కరించారు, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగరవేశారు, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి పతాకావిష్కరణ చేశారు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు, మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్త గట్ల రాజేందర్ జెండాను ఆవిష్కరించారు ,ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోపతి జనార్ధన్ ,గుమ్ముల సతీష్ ,స్థానిక సర్పంచ్ కవిత గోపి ,బండమీది రమేష్ ,గుంత సంతోష్, వెంకటగిరి మల్లేష్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## శతాధిక వృద్ధురాలు మృతి

ధర్మపురి, ప్రభాతవార్త. ధర్మపురి మండలం నాగారం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు రూపు గుండమ్మ (107) ఆదివారం రాత్రి మృతిచెందగా, సోమవారం అంతక్రియలు నిర్వహించారు. నాగారం గ్రామ మాజీ సర్పంచ్ రూపు సత్తెమ్మ బంధువైన మృతురాలు గుండమ్మ కు ఐదుగురు కుమారులు, ఇద్దరు కూతుళ్లు, ముని మనవలు ముని మనవరాళ్ళు ఉన్నారు.గుండమ్మ మృతి పట్ల స్థానికులు సంతాపం ప్రకటించారు.

## ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్న లైన్ ఇన్స్పెక్టర్



**ధర్మపురి,ప్రభాతవార్త.**

ధర్మపురికి చెందిన విద్యుత్ శాఖ అధికారి బొలుమల్ల నరేందర్ కు ఉత్తమ ఉద్యోగి అవార్డును అందించారు. లైన్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న నరేందర్, అంకితభావంతో విధులు నిర్వహిస్తుండగా ఇట్టి అవార్డుకు ఎంపిక చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వరంగల్ లో నిర్వహించిన సమావేశంలో ఎన్ పి డీ సీ ఎల్ సిఎండి వరుణ్ రెడ్డి చేతుల మీదుగా ఇట్టి అవార్డును స్వీకరించారు.ఈ సందర్భంగా నరేందర్ ను స్థానిక విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది అభినందించారు.

## ఉత్తమ సేవలకు ఆర్ఐ కు ప్రశంసా పత్రం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

ఉత్తమ సేవలు అందిస్తున్న గంభీరావుపేట మండల రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్ఐ ప్రశాంత్ కు ఉత్తమ ప్రశంసా పత్రం పొందారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారము ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ చేతులమీదుగా ఆర్ఐ ప్రశాంత్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందిస్తూ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని పొందడాన్ని ఆర్ఐ ప్రశాంత్ ను ఈ సందర్భంగా తహసిల్దార్ మారుతి రెడ్డి తోపాటు రెవెన్యూ సిబ్బంది అభినందించారు.



# ధర్మపురి వార్త

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



మండల కేంద్రంతోపాటు, వివిధ గ్రామాల్లో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు జెండాలు పట్టుకుని జాతీయ శ్లోకాలతో నినాదిస్తూ, ర్యాలీగా వెళ్లారు. ప్రభుత్వ , ప్రవేట్ కార్యాలయాల్లో , పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ రాములు గౌడ్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఆనంద్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్, పోలీస్ స్టేషన్లో ఎస్సై కిరణ్ కుమార్,ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశి కుమార్ రెడ్డి, ఆర్ ఐ లు శ్రీనివాస్ , జమున సర్పంచుల పోరం మండల అధ్యక్షులు ఒరుగల అరుణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమరులైన దేశ భక్తుల త్యాగాలు చిరస్మరణీయం

**.ధర్మపురి,ప్రభాతవార్త.**

భారతదేశ స్వాతంత్ర పోరాటం కోసం ఎంతోమంది దేశభక్తులు అమరులయ్యారని,వారి త్యాగఫలం చిరస్మరణీయమని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాత్రికేయులతో మంత్రి లక్ష ్మణ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల పోరాటంతో దేశానికి స్వాతంత్రం లభించిందని,తదుపరి గణతంత్ర దినోత్సవం జరుపుకునే అవకాశం లభించిందని అన్నారు.దేశ భక్తుల త్యాగాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ హయాంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్,చిలుముల లక్ష ్మణ్, సొల్ల భీమయ్య, ఇందారపు రామన్న, దేవస్థానం పాలకవర్గం సభ్యులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**బుగ్గారం ప్రభాతవార్త:**

బుగ్గారం మండల కేంద్రంతోపాటువివిధ గ్రామాలలో సోమవారం రోజున 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ భువనేశ్వర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుమంత్,, విద్యాధికారి కార్యాలయంలో విద్యాధికారి వెంకటేశ్వర్లు, పోలీస్ స్టేషన్ లో ఎస్సై సతీష్, మండల వ్యవసాయ అధికారి అక్షి త కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుగ్గారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ క్రీడ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. వేడుకలలో సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, ఉపసర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. .

# విలువలతో కూడినది భారత రాజ్యాంగం

## భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలి
## హక్కులతో పాటు బాధ్యతలు నిర్వహించాలి
## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:విలువలతో కూడిన భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు 77 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు మరియు కార్యాలయ అధికారులకు, పోలీసు అధికారులకు సిబ్బందికి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ....ఎందరో త్యాగధనుల ఫలితం మే గణతంత్ర దినోత్సవం అని వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలి అని వారి త్యాగఫలం ద్వారా మనం ఈరోజు ఎంత స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపినారు. మనకు స్వాతంత్రం వచ్చిన తరువాత సమాజంలో ఏ విలువలకు కట్టుబడి ఉండాలి అనేది రాజ్యాంగంలో రూపొందించబడింది తెలిపారు. స్వేచ్ఛ ,సమానత్వం ,సౌభ్రాతృత్వం అనే విలువలతో మన రాజ్యాంగం రూపొందించబడింది అని ఈ యొక్క రాజ్యాంగానికి కట్టుబడి ప్రతి ఒక్క చట్టం అమలు చేయబడుతుంది అని తెలిపారు. ఈ చట్టాలను అమలు చేసే బాధ్యత అందరికంటే ముందుగా పోలీసు డిపార్ట్మెంట్ పై ఉందని కాబట్టి ఈ యొక్క విలువలను మరొకసారి గుర్తు చేసుకుంటూ ఈ యొక్క విలువలకు కట్టుబడి చట్టాలను అమలు చేస్తామని, జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు...ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ స్టాల్

ప్రదర్శగణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పోలీస్ శాఖ వారిచే ఏర్పాటు చేయబడిన స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ యొక్క స్టాల్ లో పోలీస్ వ్యవస్థ పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించే అధునాతన సాధనాలు, పోలీస్ శాఖ అవలంబిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ క్రైమ్, షీ టీమ్స్, ఫ్రింగర్ ప్రింట్, కమ్యూనికేషన్, బాబ్ డిస్పోసల్ టీమ్, ఆయుధాల గ్యాలరీ, డాగ్ స్క్వాడ్ , మొదలగు వాటి పై సవివరంగా తెలియజేసేందుకు ఏర్పాటుచేసిన స్టాల్స్ ల ప్రదర్శన అందరిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటరమణ , ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్ ,కిరణ్ కుమార్,సుధాకర్,శ్రీధర్ ,కరుణాకర్ ఆర్ ఎస్ ఐ లు హెడ్ క్వార్టర్ సిబ్బంది, మరియు తదితరులు పాల్గొన్నారు.







## హుజూరాబాద్ డివిజన్ లో...
## గ్రామ గ్రామాన ఘనంగా
## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-- రెట్టింపు ఉత్సాహంతో జెండాలు ఎగురవేసిన కొత్త సర్పంచులు**

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:*

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ డివిజన్ పరిధిలోని హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రాలు, మున్సిపాలిటీలు, గ్రామ గ్రామాన ఘనంగా కొత్త సర్పంచులు రెట్టింపు ఉత్సాహంతో జాతీయ పతకాలను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవం కావడంతో మరికొన్ని చోట్ల పంచాయతీ కార్యదర్శులు ఎగురవేశారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వెంకట్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ మహ్మద్ అయాజ్, జమ్మికుంట పట్టణ సర్కిల్ కార్యాలయంలో సిఐ రామకృష్ణ గౌడ్, రూరల్ పోలీస్ స్టేషన్ లో సిఐ లక్ష్మీనారాయణ, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో పద్మావతి, మండల ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో హేమలత, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సిఐ మాధవి లత, ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాలలో ప్రిన్సిపల్ రమేష్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో ఖాదర్ అహ్మద్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ పొనగంటి సంపత్ జాతీయ పతకాలను ఎగురవేయగా నియోజకవర్గంలోని 107 గ్రామపంచాయతీలలో కొత్త పంచాయతీ పాలకవర్గాలు తొలిసారిగా జాతీయ పతాకాలను ఎగురవేశారు. ప్రైవేట్, ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలలో ఆయా విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాలను ఎగురవేయగా అనేక చోట్ల కార్మికులు, హమాలీ సంఘం, దాడ్వాయి సంఘం, రైల్వే కార్మికులు, స్వచ్ఛంధ సంస్థలు గల్లీగల్లీలో జాతీయ పతకాలను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు.

**-- హుజూరాబాద్‌లో....**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం రిపబ్లిక్ డే సందర్భంగా హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు విద్యాసంస్థల్లో పండుగ వాతావరణం నెలకొంది. పలు విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి దేశ నాయకుల వేషధారణలతో చిన్నారులు భారత్ మాతాకీ జై అంటూ పట్టణ పురవీధుల గుండా ప్రభాత్ భేరి చేశారు. అనంతరం జాతీయ పతాకం ఎగరవేసి వందనం చేశారు. మిఠాయిలు పంచిపెట్టి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. హుజురాబాద్ కేసీ క్యాంపు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో రమేష్ బాబు, ఏసిపి కార్యాలయంలో ఏసిపి వాసంశెట్టి మాధవి, రవాణా శాఖ కార్యాలయంలో ఎంవిఐ కంచి వేణు, రూరల్ సర్కిల్ కార్యాలయంలో రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో రేంజ్ ఆఫీసర్ పులి లతా గౌడ్, కోర్టు కార్యాలయంలో సీనియర్ సివిల్ జడ్జ్ పిబి కిరణ్ కుమార్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జక్కుల నరేందర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో సునీత, సర్కిల్ కార్యాలయంలో టౌన్ సిఐ టి. కరుణాకర్, ఏరియా ఆసుపత్రిలో సూపరిండెంట్ డాక్టర్ నారాయణ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ శ్రీనివాస్, కార్మిక శాఖ కార్యాలయంలో ఎల్వో చందన, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సిఐ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కిట్స్ కాలేజీలో ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆంజనేయ రావు, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా దేవి, సింగిల్ విండో కార్యాలయంలో సీఈఓ వివేక్, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ సుగుణ, కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, గ్రంథాలయంలో లైబ్రేరియన్ కనక లక్ష్మి, వివిధ కార్మిక సంఘాలు, కుల సంఘాలు వారి వారి కార్యాలయాల ముందు జాతీయ పతాకాలను ఎగురవేశారు.





## కలెక్టర్ క్యాంప్ ఆఫీస్, జెడ్పి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన
## జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి బి. సత్య ప్రసాద్ కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ మరియు జిల్లా పరిషత్ కార్యాలయంలో





జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పోలీసుల గౌరవ వందనాన్ని జిల్లా కలెక్టర్ స్వీకరించి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి. రాజ గౌడ్, ఆర్డీవో మధు సూదన్, జెడ్పి సి.ఈ.ఓ గౌతమ్ రెడ్డి, డిప్యూటీ సి ఈ వో పి. నరేష్, కలెక్టరేట్ ఏవో షాదబ్ హకిమ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత కార్యాలయ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా కేంద్రంలో రామకృష్ణ విద్యా సంస్థల ఆధ్వర్యంలో భారీ జాతీయ పతాక ర్యాలీ.

*జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త*

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల పట్టణానికి చెందిన రామకృష్ణ విద్యాసంస్థలైన రామకృష్ణ డిగ్రీ కళాశాల , ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాల మరియు ఎన్ ఎస్ వి జూనియర్ కళాశాల విద్యార్థులచే 550 మీటర్ల పొడవైన భారీ జాతీయ పతాకాన్ని సుమారు 1000 మంది విద్యార్థులతో జగిత్యాల పట్టణ పురవీధులలో తిరంగా ర్యాలీ నిర్వహించారు.



అతి పొడవైన జాతీయ పతాక ఊరేగింపును పట్టణ ప్రజలు ఆసక్తిగా తిలకించినారు. జగిత్యాల పట్టణంలో మొట్టమొదటిసారిగా ఇలాంటి కార్యక్రమాన్ని రామకృష్ణ విద్యాసంస్థలు నిర్వహించడం గర్వకారణమని , ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో, ప్రజలలో దేశభక్తిని పెంచేందుకు తోడ్పడతాయని విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ వి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పల్లెర్ల నరేష్, రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గోపు మునిందర్ రెడ్డి ,కస్తూరి మల్లికార్జున్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బీరువా అందజేత



రామగిరి, ప్రభాతవార్త:

మండలంలోని రొంపికుంట గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన బాద్రపు శంకర్ బీరువాను తన స్వంత డబ్బులతో కొనుగోలు చేసి పాఠశాలకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ముత్యం శ్యామ్ సుందర్, మాజీ సర్పంచ్ కుందారపు బాపు, మాజీ ఉప సర్పంచ్ గుమ్మడి సతీష్, నాయకులు కొండి శంకర్, కొండి అనిల్, కొయ్యడ కుమార్, కుందారపు శ్రవణ్, జంగిలిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం



కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవా

మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రామ్మోహన్ చారి, వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకటేష్, ఇరిగేషన్ కార్యాలయంలో డి ఈ రవి, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ సిరిమల్ల మహేష్, సింగిల్ విండో కార్యాలయంలో సీఈఓ కొల్లేటి శ్రీనివాస్, వ్యవసాయ కార్యాయలం లో తివీ నాగార్జున, ఐకెపి కార్యాయలంలో ఏపీఎం లవ కుమార్, పశువైద్య కేంద్రంలో పశు వైద్యులు సురేష్, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లు ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు కుల సంఘాలు, ఆటో యూనియన్, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, ఆధ్వర్యంలో వాడవాడలా త్రివర్ణ పథకాన్ని ఎగరవేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శంకర్, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీలు వంగల తిరుపతి రెడ్డి, , మాజీ సింగిల్విండో చైర్మన్ చదువు చదువు రామచంద్రారెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు

## ఆర్‌జి1 ఏరియాలో గణతంత్ర వేడుకలు

గోదావరి ఖని, ప్రభాత వార్త:

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్‌జి1 ఏరియాలోని ప్రధాన కార్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో సోమవారం వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్‌జి1 ఏరియా ప్రధాన అధికారి డి. లలిత్ కుమార్, ఆర్‌జి1 సేవా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి డి. అనిత లలిత్ కుమార్, ప్రాంతీయ నాణ్యత విభాగం అధికారి సుజాయి మంజుందర్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన నిర్వహించి, భద్రతా బలగాలు, సింగరేణి పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల పరేడ్‌ను పరిశీలించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధాన అధికారి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి దేశంలోనే ఉత్తమ ప్రభుత్వ రంగ సంస్థగా నిలవడం ఉద్యోగుల సమిష్టి కృషి ఫలితమని అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉత్పాదకత పెంపు, వ్యయ నియంత్రణ, నాణ్యమైన బొగ్గు సరఫరాపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆర్‌జి1 ఏరియాలో జరుగుతున్న పారిశ్రామిక, పర్యావరణ, మౌలిక వసతుల అభివృద్ధి పనులను వివరించారు. తాగునీటి సరఫరా, మురుగునీటి శుద్ధి కేంద్రాలు, వైద్య సేవల విస్తరణ, వైద్య కళాశాల, గృహ నిర్మాణాలు, కార్మిక సంక్షేమ పథకాలు, విద్యార్థులకు విద్యా సహాయం వంటి కార్యక్రమాలు అమలులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులు, ఉత్తమ అధికారులను ఎంపిక చేసి బహుమతులు, సన్మానాలు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు, అధికారులు, సేవా సంఘ ప్రతినిధులు, వైద్యులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 3, ఎఎల్‌పిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

రామగిరి, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 3, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఏరియాలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. జిఎం కార్యాలయం వద్ద ఎఎల్‌పి జిఎం కొలిపాక నాగేశ్వర రావు జాతీయ జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన ప్రధాన వేడుకల్లో ఆర్జీ 3 జిఎం సుంకర మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కవాతు ప్రదర్శనలో భాగంగా ఏరియా సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. గణతంత్ర దినోత్సవ ప్రత్యేకతను, సింగరేణి ప్రగతిని జిఎంలు వివరించారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. విద్యార్థినీ, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. గత సంవత్సరం విజిలెన్స్ అవగాహన వారత్సోవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. కోల్ ఇండియా స్థాయిలో వివిధ విభాగాల్లో గెలుపొందిన వారిని సన్మానించారు. సెక్యూరిటీ సిబ్బందికి నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ వేడుకల్లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వైవి.రావు, ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు కోల శ్రీనివాస్, అధికారులు ఎం.రామ్మోహన్, బండి సత్యనారాయణ, జె.రాజశేఖర్, రాజేంద్ర కుమార్, బి.సుదర్శనం, షబ్బీరుద్దీన్ తదితరులున్నారు.

## రామగిరి మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

రామగిరి, ప్రభాతవార్త:

రామగిరి మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. రామగిరి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పర్నంది సుమన్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనాథ్, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ కొమురయ్య, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీనివాస్, రత్నాపూర్ రైతు వేదికలో ఏఓ చిందం శ్రీకాంత్, బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రదీప్ కుమార్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయలలో సర్పంచులు పల్లె ప్రతిమ పివి రావు, కొండవేన దివ్య సుధాకర్, రేండ్ల శారద కుమార్, కొండ మంజుల శ్రీనివాస్, మంథని చంటి, ఇల్లందుల సంజీవ్, చిందం మహేష్, సుంకరి మహేందర్, వనం రామ్ చందర్ రావు, పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, వీరగోని రమాదేవి శ్రీనివాస్, రొద్ద మోనిక కుమార్, ముస్కుల నరేందర్ రెడ్డి, తాండ్ర యమునా శ్రీనివాస్, కన్నూరి రవీందర్ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజా రాణి, డిప్యూటీ తహశీల్దార్ మానస, ఎంపీఓ మోనిక, సూపరింటెండెంట్ దేవరకొండ ఉమేష్, ఈసి మోనిక, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ ఎండి.షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య




రామగిరి, ప్రభాతవార్త:

ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య, సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని చందనాపూర్ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ పటేల్ అన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పూర్వ ప్రాథమిక పాఠశాల తరగతి గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంజుల మాట్లాడుతూ గ్రామంలో విద్యార్థులను వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాచర్ల శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి సునీల్, ఉపాధ్యాయులు మాణిక్యమ్మ, మైథిలి, మమత, ఇన్స్‌ట్రక్టర్ ఆశిత, ఉప సర్పంచ్ చిగిరి రజిత రామ్ చందర్, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 2లో రివ్వున ఎగిరిన త్రివర్ణ పతాకం

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిఎం బి.వెంకటయ్య హాజరై జాతీయ పతాకానిష్ట ఆవిష్కరించారు. అనంతరం సింగరేణి భద్రతా విభాగం, వివిధ పాఠశాలల వారు సమర్పించిన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మార్చ్ ఫాస్ట్‌ను తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఆర్జీ 2 బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్, సేవా సమితి అధ్యక్షురాలు వనజా వెంకటయ్య, ఎసఓటు జిఎం మాలోత్ రాముడు, అధికారులు లీలవతి రాముడు, అరవింద్ రావు, సంతోష్ కుమార్, సుజన్ మెహ్రా, వెంకట్ రామచంద్ర, బాలరాజ్, సునీత, రాంరెడ్డి, ఉదయ హరిజన్ తదితరులున్నారు.

## గోదావరిఖనిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాత వార్త:

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాస్టర్ల ఐక్య వేదిక ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణం, సంజయ్ గాంధీ నగర్‌లోని లిటిల్ ఫ్లాక్ ఫెలోషిప్ చర్చిలో సోమవారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ల ఐక్య వేదిక అధ్యక్షులు పాస్టర్ ఎం. మహిపాల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దేశ రక్షణ, శాంతి స్థాపన, ప్రజల శ్రేయస్సు, దేశ నాయకులకు క్షేమం కలగాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ల ఐక్య వేదిక ఉపాధ్యక్షులు పాస్టర్ కె. దాస్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ పి. డిలైట్, ఖజానాదారు పాస్టర్ ఈ. థామస్, కార్యనిర్వాహక సభ్యులు పాస్టర్ ఏ. రవి వర్మ పాల్గొన్నారు. అలాగే సలహాదారులు పాస్టర్ ఎస్. ఐజయ్య, పాస్టర్ బి. మధుసూదన్‌తో పాటు సీనియర్ దైవజనులు, అనేక మంది పాస్టర్లు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి, దేశ నిర్మాణంలో క్రైస్తవ సమాజం తన వంతు బాధ్యతను మరింత నిబద్ధతతో నిర్వర్తించాలని దైవజనులు ఆకాంక్షించారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



రామగిరి, ప్రభాతవార్త:

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగిరి మండలం నాగెపల్లిలోని జడ్పిహెచ్ ఎస్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు హనుమాన్ నగర్ టెంపుల్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. నేతాజీ యూత్ ఆధ్వర్యంలో ఇటీవలే నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన టెంపుల్ యూత్ జట్టు వారికి వచ్చిన ప్రైజ్ మనీతో హై స్కూల్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హైమా వతి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, హనుమాన్ నగర్ టెంపుల్ యూత్ సభ్యులు నేరెళ్ల ప్రదీప్ కుమార్, మాచిడి జీవన్ ప్రసాద్, నల్ల హరీష్, పోలు అన్వేష్, ఎల్లె ప్రశాంత్, గొల్లపల్లి శ్రావణ్, పోలు సంతోష్, బొల్లంపల్లి రాజు, మల్యాల నరేష్, రహీం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలు

రామగిరి, ప్రభాతవార్త:

రామగిరి మండలంలో బిజెపి పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు, బిజెపి మంథని నియోజకవర్గ ఇన్‌ఛార్జి చందుపట్ల సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలను బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కొండ లక్ష్మణ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తొట్ల రాజు, ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్, కార్యదర్శి కొత్త కమలాకర్, పట్టణ అధ్యక్షుడు చిదురాల శివ, ఓబిసి అధ్యక్షుడు మైదం సందీప్, బిజె వైఎమ్ జనరల్ సెక్రెటరీ ముక్కెర మణికంత, యూత్ నాయకులు కలికోట రమణ చారి, కొండపలకల సాయిరాం, రాసమల్ల ఆదిత్య, చందు తదితరులున్నారు.

# ఎన్‌టీపీసీ రామగుండంలో గణతంత్ర వేడుకలు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్‌టీపీసీ రామగుండం, తెలంగాణలో సోమవారం దేశభక్తి ఉత్సాహంతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్‌టీపీసీ రామగుండం పరిశోధన, శిక్షణ విభాగం అధికారి చంద్రన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం సిబ్బంది, పాఠశాల విద్యార్థులు నిర్వహించిన పరేడ్‌ను పరిశీలించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టీపీసీ రామగుండం ఉద్యోగుల అంకితభావం, కష్టపడి పనిచేసే నిబద్ధతపై గర్వం





వ్యక్తం చేశారు. దేశానికి నిరంతర, స్థిరమైన విద్యుత్ సరఫరా అందించడంలో ఎన్‌టీపీసీ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందడిగా సాగి, ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అలాగే సంస్థ అభివృద్ధికి విశేష సేవలందించిన ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎంఎస్ అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంత, సంస్థ ప్రధానాధికారులు, కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం సీనియర్ కమాండెంట్, విభాగాధిపతులు, వైద్యాధికారి, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో సింగరేణిని కాపాడాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

రాజ్యాంగ స్ఫూర్తితో సింగరేణి సంస్థను కాపాడుకోవాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కోరుకొంటి చందర్‌తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆరు హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నదని ఆరోపించారు. తెలంగాణకు కీలకమైన బొగ్గు పరిశ్రమలో ఓవర్‌బర్డెన్, బొగ్గు, డీజిల్ తదితర



కాంట్రాక్టుల విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని, కొందరికి అనుకూలంగా టెండర్ల ప్రక్రియను మలుపుతిప్పుతున్నారని విమర్శించారు. అలాగే కార్మికుల ప్రధాన సమస్యలైన వైద్య బోర్డు, స్వంత గృహ పథకం వంటి అంశాలను పక్కనపెట్టి గుర్తింపు సంఘాలు కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని తెలిపారు. కార్మికులకు జరుగుతున్న అన్యాయాలను ప్రతి ఒక్కరూ గమనించాలని, ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు సంఘటితమై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. టీబీజీకేస్ ఆర్జీ-1 ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, సీనియర్ ఉపాధ్యక్షులు నూనె కొమరయ్య, ఇందూరు సత్యనారాయణ, మొదుంపల్లి రాజేశం, మూల విజయరెడ్డి, గోపు ఐలయ్య యాదవ్, మారుతి, చిలకలపల్లి శ్రీనివాస్, జనగామ మల్లేష్, వాసర్ల జోసెఫ్, రోడ్డ సంపత్, కొయ్యడ మల్లేష్, సాయి చరణ్, అప్సర్ పాషా, పల్లె సురేందర్, పర్లపెల్లి అభిషేక్, వెంకట్ రెడ్డి, దేవేందర్, భాస్కర్, నరేష్ గడ్డి, శ్రీనివాస్, తిరుపతి కిషన్, కృష్ణవేణి, సరోజన, కరాటే రాములు, క్రాంతి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖని కోర్టులో ఘనంగా గణతంత్ర వేడుకలు

**గోదావరిఖని, ప్రభాత వార్త:**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం గోదావరిఖనిలోని అదనపు జిల్లా న్యాయస్థానం, మున్సిఫ్ కోర్టు సముదాయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట సచిన్ రెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత



రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులు, విధులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన లోగోను న్యాయమూర్తులతో పాటు ఖని ఏసీపీ మడత రమేష్ ఆవిష్కరించారు. ఇటీవల మృతి చెందిన ఖని న్యాయవాది గోసిక ప్రకాశ్ స్మారక క్రీడా పోటీల విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు ముచ్చకుర్తి కుమార్, ఉపాధ్యక్షులు దేశెట్టి అంజయ్య, క్రీడా కార్యదర్శి ఎరుకల ప్రదీప్ కుమార్, కోశాధికారి ఎండి. ఉమర్, పెర్క మనోహర్, డి. గోపాల్ రెడ్డి, పంగ శంకర్, రాగం శ్రీధర్, పులిపాక రాజ్ కుమార్, శోభ, సబా తబస్సుం, గాదె శ్రీలత, సీనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్, వన్‌టౌన్ సీఐ ఏ. ఇంద్రసేన రెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఓదెలలో గణతంత్ర దినోత్సవం

**ఓదెల ,ప్రభాతవార్త:**

మండలంలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించినారు కోర్టు ఆవరణలో పెద్దపల్లి జూనియర్ సివిల్ జడ్జి ఎన్ మంజుల జాతీయ జెండాను ఎగరవేసినారు తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ ధీరజ్ కుమార్ జాతీయ జెండా ఎగురవేసి ఎగరవేసినారు అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అనిల్ రెడ్డి పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై దీకొండ రమేష్, మండల వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో భాస్కర్,ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో ఈవో బి సదయ్య,ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సహబజ్జ్ ఖాన్ ,మండల విద్యా అధికారి కార్యాలయంలో ఎంఈఓ వై రమేష్ ఐకెపి కార్యాలయంలో ఏపీఎం సంపత్ ,ప్రెస్ క్లబ్ ఆవరణంలో ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, ఓదెల పశువుల ఆసుపత్రి ఆవరణలో పశు వైద్యాధికారి మల్లేశం ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో కాలేజీ ప్రిన్సిపాల్, మోడల్ స్కూల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, బీసీ హాస్టల్ ఆవరణలో హాస్టల్ వార్డెన్ ప్రవీణ్, కస్తూర్బా గాంధీ పాఠశాల ఆవరణలో ఎస్ఓ జ్యోతి తో పాటు వివిధ ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రైవేటు పాఠశాలలో ఓదెల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఎగరవేశారు, విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య,అడ్వకేట్స్ అంబాల రాజు, దొడ్డపల్లి సారయ్య, సూర్యనారాయణ, సర్వోత్తమ్ రెడ్డి ,అంబాల నర్స య్య, యుగేందర్, ఆర్ ఐ లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు,ఏఎస్ఐ లు , ఆలయ కమిటీ డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మినీ స్టీల్ బ్యాంక్ అందించిన సర్పంచ్



**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త**

మండలంలోని మోట్లపల్లి గ్రామపంచాయతీ కి ఆ గ్రామ సర్పంచ్ తుల మనోహర్ రావు మినీ స్టీల్ బ్యాంక్ సోమవారం ఏర్పాటు చేశారు గ్రామపంచాయతీలో ప్లాస్టిక్ నివారణలో భాగంగా సర్పంచ్ తల్లిదండ్రులైన శకుంతలా దేవి రాంకిషన్ రావు జ్ఞాపకార్థం సోదరుడు మధుకర్ రావు సహకారంతో కార్యదర్శి పంచాయతీ కార్యదర్శి మహేందర్ రెడ్డి కి అందజేశారు ఈ సందర్భంగా సర్పంచుల మనోహర్ రావు మాట్లాడుతూ గ్రామంలో ప్లాస్టిక్ నివారించే లక్ష్యంతో ముందుగాగ్రామపంచాయతీలో ప్లాస్టిక్ వాడకాన్ని గణతంత్ర దినోత్సవం నుండి నిషేధిస్తూ నిర్ణయం తీసుకుందామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొమ్మెల సుమలత సదయ్య వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

# మగ్గం వర్క్ తో పద్మశాలి మహిళలకు ఉపాధి అవకాశం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త**



మగ్గం వర్క్ తో పద్మశాలీల మహిళలకు ఉపాధి అవకాశం కల్పించి వారి అభివృద్ధికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీనివాస చేనేత సంఘం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే విజయ రమణారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ పద్మశాలీల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. గాంధీనగర్ చేనేత సంఘం రుణాలను మాఫీ చేయించి, చేనేత సంఘానికి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయ రమణారావు హామీ ఇచ్చారు. చేనేత సంఘం లో పద్మశాలి మహిళలకు మగ్గం వర్కు శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి జీవనోపాధి కల్పిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, 10 వ కౌన్సిలర్ అభ్యర్థి అంతటి పుష్పలత, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, గుండా మురళి, పల్లా సురేష్, మెరుగు యాదగిరి, సామల రాజేంద్ర ప్రసాద్,, కామని వెంకటేశం, దాసరి శంకరయ్య, దూడం శంకరయ్య, సముద్రాల విష్ణు, గోలి శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గణతంత్ర దిన వేడుకలు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**



23వ డివిజన్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకులు, 23వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ సోమారపు లావణ్య ఆధ్వర్యంలో కాశిపల్లిలో కార్యక్రమం జరిగింది. ఈ వేడుకల్లో 23వ డివిజన్ నాయకులు, కాలనీ పెద్దలు, వివిధ క్షేత్రాలకు చెందిన నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సోమారపు అరుణకుమార్, బైరన్ కుమార్, ఈదునూరి కొమరయ్య, ఈదునూరి మల్లేష్, జుమ్మడి రాజకుమార్, ముని చందర్, శ్రీనివాస్ భాస్కర్, ఈదునూరి అవినాష్, రాజేశం , సమ్మయ్య, సదానందం, కుమార్ బాబు, అనిల్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు

